వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 33 విశాఖపట్నం, 8 నవంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఈడబ్ల్యూఎస్ కోటా 10శాతం ఇవ్వవచ్చు



**న్యూఢిల్లీ:** రిజర్వేషన్లల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను సమర్థించింది. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలు, కళాశాలలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తూ రాజ్యాంగంలో చేపట్టిన 103వ సవరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది.

ఏడు రోజుల పాటు విచారణ.. 2019లో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానంలోని వివిధ అంశాలకు సంబంధించిన దాఖలైన 40 పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తుది నిర్ణయాన్ని ప్రకటించింది. ఇదివరకే ఆయా పిటీషన్లన్నింటినీ విచారణకు స్వీకరించింది. ఏడు రోజుల పాటు ఈ విచారణ కొనసాగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ సారథ్యంలోని అయిదు మంది న్యాయమూర్తుల ధర్మాసనం తన నిర్ణయాన్ని వినిపించింది.

వ్యతిరేకించిన న్యాయమూర్తి.. జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ ఎస్ రవీంద్రభట్, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ జేబీ పార్డీవాలా ఈ ధర్మాసనంలో ఇతర సభ్యులుగా ఉన్నారు. 4:1 నిష్పత్తితో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోటాను సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది. జస్టిస్ ఎస్ రవీంద్రభట్ మాత్రం దీన్ని గట్టిగా వ్యతిరేకించారు. రిజర్వేషన్లల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకంగా మరో కోటాను ఏర్పాటు చేయడం సరి కాదని పేర్కొన్నారు.

రాజ్యాంగ సవరణ.. రిజర్వేషన్లల్లో ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం కోటాను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం 2019లో రాజ్యాంగాన్ని సవరించింది. ఇది రాజ్యాంగ 103వ సవరణ. దీన్ని సవాల్ చేస్తూ పలు పిటీషన్లు దాఖలయ్యాయి. జనహిత అభియాన్ సంస్థ పిటీషన్లు వేసింది. 2019 జనవరిలో పార్లమెంట్ ఆమోదించిన సవరణ ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16లోని క్లాజ్ (6)ని కొత్తగా తీసుకుని రావడం ద్వారా విద్య, ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించింది.

విద్య, ఉద్యోగాల్లో.. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఆర్టికల్ 15 (6) విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో సహా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రయోజనాలను తీసుకొచ్చింది. దీనికోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించడానికి రాష్ట్రానికి వీలు కల్పించింది. ఆర్టికల్ 30 (1) పరిధిలోకి వచ్చే మైనారిటీ విద్యాసంస్థలు మినహా, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని పేర్కొంది. రిజర్వేషన్ల గరిష్ట పరిమితి 10 శాతంగా నిర్ధారించింది. ఇది ప్రస్తుత రిజర్వేషన్లకు అదనంగా ఉంటుందని అప్పట్లో కేంద్రం పేర్కొంది.

## నెల్లూరులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిచే పాత్రికేయ శిక్షణ ప్రారంభం



**నెల్లూరు, (పీఐబీ):** ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజలకు మేలు చేసే ఉద్దేశమే అందులో ఉంటుందని, క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు ఎదురైనా పాత్రికేయుల చొరవతో వాటిని సరిదిద్దవచ్చని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి వ్యవహారాల మంత్రి జి.కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమన్న ఆయన, ప్రజా స్వామ్య నాలుగో స్థంభంగా అభివృద్ధి కార్యక్రమాల అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పత్రికా సమాచార కార్యాలయం వారు, నెల్లూరులో నిర్వహించిన వార్తాలాప్ (పాత్రికేయుల వర్క్ షాప్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జి. కిషన్ రెడ్డి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించారు. పాత్రికేయులు, పోలీసులు, రాజకీయ నాయకులకు పండుగలు, సెలవులు ఉండవని, సమాజం కోసం ఎవరి స్థాయిలో వారు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ ఉంటారన్న ఆయన, ఈ క్రమంలో పాత్రికేయుల పాత్ర మరింత కీలకమైనదని తెలిపారు. వైద్యులు ఆరోగ్య సంరక్షణ, ఉపాధ్యాయులు విద్యాబోధన.. ఇలా ఒక్కొక్కరు తమ తమ బాధ్యతలు నిర్వహిస్తున్నా... పాత్రికేయులు మాత్రం సమాజాన్ని జాగృతం చేయటంతో పాటు, ప్రజలు - ప్రభుత్వం మధ్య వారధిగా విలక్షణమైన బాధ్యతను నెత్తిన వేసుకుని పని చేస్తారని తెలిపారు.

ప్రభుత్వ పథకాల గురించి పాత్రికేయులకు తెలియజేసే సంకల్పంతో వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పత్రికా సమాచార కార్యాలయాన్ని అభినందించిన ఆయన, ప్రభుత్వ పథకాలు

(మిగతా 2లో)

## ప్రధానమంత్రి పర్యటన వివరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గౌరవనీయ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోది ఈనెల 11వ తేదీ శుక్రవారం సాయంత్రం 7.25 నిమిషాలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి రాత్రి 8 గంటలకు తూర్పు నావికాదళ అతిథిగృహం చోళాకు చేరుకుంటారు. తదుపరి కార్యక్రమాలు రిజర్వు చేయబడినవి. 12వ తేదీ శనివారం ఉదయం 10.10 నిమిషాలకు అతిథిగృహం నుండి బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా 10.30 నిమిషాలకు ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో (మద్దిలపాలెం జంక్షన్) ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడే వారు కొన్ని కార్యక్రమాలకు శంకుస్థాపనలు, కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకిత చేసే కార్యక్రమాలు నిర్వహిస్తారు. 11.45 నిమిషాలకు అక్కడ నుండి బయల్దేరి నేరుగా విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 12 గంటలకు భారతీయ వాయుసేన విమానం బీబీజేలో ప్రయాణించి మధ్యాహ్నం 1.10 నిమిషాలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం చేరుకుంటారని డిప్యూటీ సెక్రటరీ విప్లం కుమార్ రాయ్ తెలియజేశారు.

## ఆధునీకరించిన గోకుల్ పార్కును ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజల సందర్శనార్థం గోకుల్ పార్కును ఆధునీకరించామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఆర్కే బీచ్ లోని గోకుల్ పార్కు ను సుమారు రూ.30.50 లక్షలతో ఆధునీకరించిన పనులకు జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు, ఎం ఎల్ సి వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఎంతో మంది భక్తులు బీచ్ లో గోకుల్ పార్కులోని శ్రీ కృష్ణ మందిరాన్ని సందర్శిస్తారని వారికి సౌకర్యాల కల్పనకు గోకుల్ పార్కును సుమారు రూ.30.50 లక్షలతో శ్రీ కృష్ణ ని పిల్లని గ్రోవితో ఆర్చ్, బనియన్ ట్రీతో రాధా కృష్ణులకు నీడ, సందర్శకులకు కూర్చునేందుకు సిమెంటు బెంచీలు, బీచ్ వైపు ఉన్న పిల్లర్సు మరమ్మత్తులు, పెయింటింగ్, ఫ్లోరింగ్, విద్యుత్ మొదలైన పనులను ఆధునీకరించాలని తెలిపారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున బీచ్ కు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, మరుగుదొడ్లు మొదలైనవి ఏర్పటుచేసారన్నారు. సందర్శనానికి వచ్చే భక్తులు వారి వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాలు, పూజా సామాగ్రిల యొక్క వ్యర్థాలను, అక్కడ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో వేయాలని ఈ సందర్భంగా సూచించారు. అలాగే నగర పరిశుభ్రతకు బీచ్ లో నిషేధిత ప్లాస్టిక్ ను వాడరాదని, ప్రత్యామ్నాయ వస్తువులనే వాడాలని సూచించారు.

(మిగతా 2లో)

## ప్రధానిచే రూ. 10 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి సాదర స్వాగతం పలకడానికి సన్నాహాలు చేస్తున్నామని, ప్రధాని సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ప్రధాని మోదీ సభ విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్ సోమవారం పర్యవేక్షించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై ఆయా బాధ్యతలను నాయకులు అప్పగించారు. సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 12వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభలోనే విశాఖ జిల్లాలోని సుమారు పదివేల కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలియజేశారు. సందర్భంగా సుమారు 5 వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఎయిర్పోర్ట్ కు శంకుస్థాపన చేయడానికి అవకాశాలను పరిశీలించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు.

12వ తేదీన జరిగే ప్రధాని సభను రాజకీయపరంగా చూడద్దని, మన రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి కి ఇస్తున్న గౌరవంగా చూడాలని అమర్నాథ్ వివిధ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని కార్యక్రమాలు అన్ని నిర్ణీత సమయాలకే జరుగుతాయని, అందువల్ల ఈ సభకు హాజరయ్యే జనం సభా కార్యక్రమానికి రెండు గంటల ముందే వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రజల ఆకాంక్షలు ప్రధానికి తెలియజేయటానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్ కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు 83వ వార్డ్

(మిగతా 2లో)

## స్మార్ట్ సిటీ పనులు జరిగిన ఏరియాలో మొక్కలను సంరక్షించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్మార్ట్ సిటీ పనులు జరిగిన ఏరియాలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు మొక్కల విభాగపు అధికారి ఎం. దామోదర రావును ఆదేశించారు. జివిఎంసి క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా రామకృష్ణా బీచ్ నుండి వాల్తేరు క్లబ్ వరకు ఇరువైపులా ఉన్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొక్కలను వేసిన తరువాత అనుక్షణం వాటిని సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని, నగరంలో పర్యావరణాన్ని, కాలుష్యాన్ని కాపాడేమొక్కలను నిర్లక్ష్యం చేయకుండా పెంచాలని, రామ కృష్ణా బీచ్ నుండి వాల్తేరు క్లబ్ వరకు ఇరువైపులా ఉన్న స్మార్ట్ సిటీ రోడ్డులోని మొక్కలు అకడక్కడ ఎండిపోయి, మొక్కలకు మొక్కలకు మధ్య గ్యాపు కనిపిస్తున్నాయని, వాటి స్థానంలో కొత్త మొక్కలు వేసి ఆ గ్యాపులను పూర్తి చేయాలని, మొక్కలు వేసిన తరువాత, వాటి సంరక్షణ మరచి పోకుండా ప్రతి రోజా నీరు పోసి పెంచాలని ఆదేశించారు. అలాగే ఎక్కడ ఎక్కడ స్మార్ట్ సిటీ పనులన్నీ పూర్తి ఐనవో అక్కడ తడి పొడి చెత్త డస్ట్ బిన్లు ఏర్పాటు చెయ్యమని ప్రధాన వైద్యాధికారి కి ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనపై సోము వీర్రాజు సమీక్ష

విశాఖ నగరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి విశాఖ పర్యటన పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి విశాఖ లో భారీ స్వాగతం పలకాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోమువీర్రాజు నిర్ణయించారు ఈమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి విశాఖ పర్యటన లో నిర్వహించే కార్యక్రమాలు , ఆయన ప్రయాణించే రోడ్డు మార్గం సుందరీకరణ పనులు పై పార్టీ పరంగా సమీక్ష నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు జీవిఎల్ నరశింహరావు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, విశాఖ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి లతో కలిసి ఫీల్డ్ విజిట్ చేశారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు.

## తగిన ధర రైతులకు లభించాలి: జగన్

**తాడేపల్లి:** వ్యవసాయ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహిచారు. ఈ సమావేశానికి మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదని, దీన్ని అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు.

(మిగతా 2లో)

## ఏయూ సిట్ నూతన బ్యాచ్ ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అసాధ్యాలను సుసాధ్యం చేసే తరం మీది, వైఫల్యాలను చూసి భయపడకండి, మీ ప్రయత్నాలను మానకండి అని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబ్) నూతన బ్యాచ్ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మీ భవిష్యత్తులను నిర్మించుకునే విలువైన కాలంలో ఈ ఐదు సంవత్సరాలు నిలుస్తున్నాయనే విషయం మరువరాదన్నారు. ప్రతీ వ్యక్తి జీవితాన్ని అతని కేరక్టర్, యాటిట్యూడ్ ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు.

విశిష్ట అతిథి ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ విలువైన కాలాన్ని విద్యపై వెచ్చిస్తే, మెరుగైన భవిష్యత్తును సాధించడం వీలవుతుందన్నారు. సిస్టమ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, సోషల్ స్కిల్స్‌ను ప్రతీ విద్యార్థి అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. మీపైమీరు నమ్మకం ఉంచడం ఎంతో ప్రధానమన్నారు.

నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకులు రామ్ కుమార్ వర్మ మాట్లాడుతూ ఉద్యోగి నుంచి వ్యాపారవేత్తగా ఎదిగిన ప్రస్థానం వివరించారు. ఈ ప్రయానంలో తాను విఫలమైన సందర్భాలు, విజయాలు సాధించిన విధానం విద్యార్థులకు తెలియజేశారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఒక అద్భుతమైన వేదికను అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## నెల్లూరులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిచే పాత్రికేయ శిక్షణ ప్రారంభం

ఏమున్నాయి, వాటి ద్వారా ప్రజలు ఎలా లబ్ధి పొందాలి, ఏయే డాక్యుమెంట్లు అవసరం, ఎవరు అర్హులు, లబ్ధి పొందలేని వారికి ఇతర పథకాలు ఉన్నాయా లాంటి విషయా లను తెలియజేసేందుకు పాత్రికే యులు చొరవ తీసుకోవాలని సూచిం చారు. విమర్శించడం ప్రజాస్వామ్య ంలో అత్యంత కీలకమన్న ఆయన, తెలుసుకుని విమర్శించాలి, మంచి కార్యక్రమాలను అభినందించాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమ విజయంలో ప్రజలు, పాత్రికేయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించిన కేంద్ర మంత్రి, అందరూ కలిసి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రచు రిస్తున్న పక్షపత్రిక న్యూ ఇండియా సమాచార్ గురించి కిషన్ రెడ్డి ప్రస్తా వించారు. రాజకీయాలకు తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలన్నింటికీ ఈ పత్రిక తెలియ జేస్తుందని, ఇందులో సమాచారం తెలుసుకోవచ్చని, విమర్శించడానికి కూడా ఈ పుస్తకం పనికొస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విలేకర్లు మరింత జాగృతమై ఉండాలని, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరాల గురించి తెలియజేసి, వారి వెనుక అండగా నిలబడాలని, ఇది పాత్రికేయులే గాక, ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, స్వచ్ఛభారత్, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మిషన్ ఇంద్రధనుష్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన్, సాయిల్ హెల్త్ కార్డ్, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వంటి పథకాల గురించి ప్రస్తావించిన ఆయన, రాజకీయలు, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేందుకు ప్రతి ఒక్కరి చొరవ అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా అభివృద్ధిని ప్రోత్సహించే పాత్రికేయానికి పెద్ద పీట వేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు శ్రీ వాకాటి నారాయణ రెడ్డి, శిక్షణా ఐ.ఎ.ఎస్. అధికారిణి కుమారి విద్యాధరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ జయప్రకాష్ సహా నెల్లూరుకు చెందిన పలువురు అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

**ఆధునీకరించిన గోకుల్ పార్కును ప్రారంభించిన నగర మేయర్**

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పిన్నింటి వరలక్ష్మి, పల్లా శ్రీను, కార్పొరేటర్ ఊరుకూటి నారాయణ రావు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసి రావు, మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు, ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజనీరు వేణు గోపాల్, కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రధానిచే రూ. 10 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

జాజుల రమేష్ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి గున్నయ్య నాయుడు కష్టం కూడా జడ్పిటిసి దంతలూరు శ్రీధర్ రాజు గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ముఖ్య నాయకులు, అనకాపల్లి మండలం సర్పంచులు ఎంపీటీసీలు కసింకోట మండలం సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తగిన ధర రైతులకు లభించాలి: జగన్

"ధాన్యం కొనుగోలులో మిల్లర్ల పాత్ర తీసివేస్తున్నాం. రైతులకు గరిష్ట ప్రయోజనాలు అందించేలా ధాన్యం సేకరణ కొనసాగాలి. ఇ-క్రాపింగ్ డేటాను వాడుకుని అత్యంత పటిష్ట విధానంలో సేకరణ కొనసాగాలి. వ్యవసాయ శాఖతో పౌరసరఫాల శాఖ అనుసంధానమై రైతులకు మంచి జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి. రబీకి అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

ఎరువులు, విత్తనాలు, ఇలా అన్నిరకాలుగా రైతులకు కావాల్సినవన్నీ సిద్ధం చేసుకోవాలన్న సీఎం.. ప్రతి ఆర్బీకేలో ఒక డ్రోన్‌ను ఉంచేలా కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు. వచ్చే రెండేళ్లలో అన్ని ఆర్బీకేల్లోనూ డ్రోన్స్ ఉండేలా చూడాలని సీఎం అన్నారు.

**ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌పై సీఎం సమీక్ష**

భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి ఆర్బీకేలో ఉంచాలని సీఎం ఆదేశించారు. ఈ పరికరాలను అన్ని ఆర్బీకేలకు అందుబాటులో ఉంచాలన్నారు. మార్చిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలి? ఎంతమేర వాడాలన్నదానిపై స్పష్టత వస్తుందన్న సీఎం.. దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందని, దిగుబడులు కూడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని కూడా పరిరక్షించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

### ఏయూ సిట్ నూతన బ్యాచ్ ప్రారంభం

రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ సిట్ ఏ.ఓ డాక్టర్ సారాబంది, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# తాళ్ళరేవులో స్పందనకు 190 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రానికి రాలేకపోతున్న అర్జీదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రతి నెల మొదటి సోమవారం ఒక నియోజకవర్గ కేంద్రంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. నవంబరు నెల మొదటి సోమవారం జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం తాళ్ళరేవు ఎంపీడీవో కార్యాలయంలోజరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.వి.వి.సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో బీవి రమణ తదితరులు తాళ్ళరేవు మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు ఏడు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రానికి రాలేకపోతున్న అర్జీదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రతి నెల మొదటి సోమవారం ఒక నియోజకవర్గ కేంద్రంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తాళ్ళరేవులో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో 190 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టరు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో రెండు వారాల గొడువులోపు పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు అర్జీదారుల ప్రతిస్పందనను స్వయంగా తెలుసుకొని పరిష్కార నివేదికకు ఫోటోలు కూడా జత చేయాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత

**విజయవాడ, (పీఐబీ):** జగనన్న ప్రభుత్వం కవులు, కళాకారులకు పెద్దపీట వేస్తుందని, వారికి చేయూతనిస్తుందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 19, 20 తేదీలలో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు' కార్యక్రమ లోగోను ఆమె బుధవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కవులు, రచయితలు, కళాకారుల ఆత్మీయ సమ్మేళనంగా రెండు రోజులపాటు జరుగనున్న సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన కమిటీ సభ్యులు మంత్రి రోజాని కలిసి కార్యక్రమ ప్రారంభ సభకు ఆహ్వానించారు.

సాంస్కృతిక శాఖామంత్రిగా నేను ఈ సాంస్కృతిక ఉత్సవాలకు తప్పక హాజరవుతానని చెబుతూ, ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ- అర్హత కలిగిన కవులు, రచయితలు, కార్టూనిస్టులు, కళాకారులకు గుర్తింపు కార్డులిచ్చేందుకు జగనన్న ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లు ప్రభుత్వపరంగా జరుగుతున్నా యన్నారు. వివిధ రంగాలతో పాటు సాహితీ, కళా రంగాల్లో కృషి చేస్తున్న సేవామూర్తులను గుర్తించి ప్రతిష్ఠాత్మకమైన వైయస్సార్ అవార్డులను రెండు సంవత్సరాలుగా జగనన్న ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులు ఈ ఉత్సవాలకు తప్పక హాజరు కావాలని కోరారు. వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని తెలియజేశారు. మంత్రిని కలిసినవారిలో ఆహ్వాన కమిటీ సభ్యులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్, ఇస్కా రాజేష్ బాబు, యేమినేని వెంకటరమణ, అంతిమతీర్పు వల్లూరు ప్రసాద్ కుమార్ వున్నారు.

# సచివాలయ సేవలపై కలెక్టర్ సంతృప్తి



**విజయనగరం:** నగరంలోని లంకాపట్నం ప్రాంతంలోని 23వ నెంబరు వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా అక్కడి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న ఆరోగ్య సేవలు, వారికి అందుతున్న పౌష్టికాహారం, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం, గృహనిర్మాణ ప్రగతి, మహిళా శిశు సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. సచివాలయ పరిధిలో ఆరోగ్య కారకర్తల పోస్టులు ఖాళీలు వున్నప్పటికీ ఆశ వర్కర్లు ఆ లోటును భర్తీచేస్తూ సేవలు అందించడంపై కలెక్టర్ ప్రశంసించారు. ఆశ కార్యకర్తలు మంచిసేవలు అందిస్తున్నారని, మరింతగా కృషిచేసి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. గృహనిర్మాణంపై దృష్టి సారించాలని ఇంజనీరింగ్ సహాయకులను ఆదేశించారు. ఈ వార్డులో ఇళ్ల నిర్మాణ ప్రగతి కొంత తక్కువగా వుందని, లబ్దిదారుని వారీగా ఎవరెవరు నిర్మించేందుకు ఆసక్తిగా వున్నారో గుర్తించి ఏయే కారణాలతో ఇళ్లనిర్మాణం ప్రారంభించలేదో తెలుసుకోవాలని చెప్పారు. సఖి గ్రూపుల పనితీరుపై కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలు క్రమం తప్పకుండా చేస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పాలు, గుడ్ల సరఫరాపై ఆరా తీశారు. రెండు రోజులకు సరిపడే పాలు అందుబాటులో వున్నాయని కార్యకర్తలు వివరించారు. సచివాలయ సిబ్బంది హాజరును కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయంలో పలు ఖాళీలు వున్నట్టు గుర్తించారు. అదేవిధంగా రెండు కంప్యూటర్లు కూడా పనిచేయడం లేదని గుర్తించారు. ఈ పర్యటనలో గృహనిర్మాణ శాఖ డి.ఇ. రంగారావు, సచివాలయాల కో ఆర్డినేటర్ హరీష్, వార్డు కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ముఖాలు

(కవిత)

నడుస్తున్నప్పుడు
అడుగులే కాదు..
బతుకులూ తడబడుతుంటాయి
ఊహించని మలుపుల కుదుపులతో ఉలికిపడుతుంటాయి
దుఃఖంలోనో..అనుభూతుల వర్షంలోనో
నాని ముద్దై పోతుంటాయి
చిత్తడి నేల
చెలిమి వెన్నెలలు ప్రసరించని గూడు..
మనసునెప్పుడూజి
చిరాకు పెడుతూనే ఉంటాయి

సుఖదుఃఖాల ఈదురుగాలులకు
చెల్లాచెదురైజి
మనసులోతుల్లో
అసంతృప్తి సెగలు రేపుతూనే ఉంటాయి

అందుకే..
మనతో తడిసేందుకు ఓ తోడుండాలి
అలసటను తుడిచేందుకు
కొన్ని వేళ్లుండాలి
మార్గ మధ్యంలో హత్తుకునేందుకు
విస్తరించిన రెండు చేతులుండాలి

జీవితం ..
ముసురుపట్టిన ఆకాశం
పడి..లేవడానికి
నిర్విరామంగా
తాపత్రయపడే పోరాటం
అప్పుడప్పుడు తడవక తప్పదు
ఒక్కోసారి తుపాను లో
ఇంకోసారి వెచ్చటి వాన చినుకుల్లో..!


పంచాంగం

మంగళవారం 8-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : పూర్ణిమ సా. 04.35
నక్షత్రం : భరణి రా. 01.40
వర్జ్యం : ఉ. 10.39 ల 12.19




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## గురజాడ సాంస్కృతిక సమాఖ్యచే కవితల పోటీ

మహాకవి గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని తేదీ 30-11-22న సమాఖ్య నిర్వహించే గురజాడ సాహితీ చైతన్యోత్సవం లో భాగంగా నిర్వహిస్తున్న కవితలపోటీ

1. శ్రీకాకుళం, విశాఖ, మన్యం పార్వతీపురం, విజయనగరం జిల్లాల కవులు మాత్రమే పాల్గొనవలెను.

2. వచన కవిత, గేయం, ముత్యాల సరం ఏదైనా, 15 నుండి 20 లైన్లకు మించరాదు.

3. రచనలు సామాజిక చైతన్యం కలిగి ఉండాలి. శైలి సులభ సుందరంగా ఉండాలి. మహాకవి గురజాడ గుర్తుకు రావాలి.

4.రచనలను 20-11-22 తేదీలోగా వాట్సాప్ ద్వారా క్రింది నంబరులకు పంపవలెను.

5. బహుమతులు పొందిన కవిత మహాకవి గురజాడ వర్ధంతి నాటి ఉదయం సాహితీ సభలో పఠించవలసి ఉంటుంది,

6. బహుమతి గ్రహీతలను, ప్రథమ బహుమతి రూ..1500.00 లు, ద్వితీయ బహుమతి రూ. 1000.00 లు, తృతీయ బహుమతి రూ.750.00 లు, కన్సోలేషన్ బహుమతి రూ. 500.00 లు తో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము, శాలువ తో సత్కరించబడును.

**మనందరి కృషి మహాకవి గురజాడకు అక్షర హారతి**
**రచనలు పంపవలసిన నంబర్లు**
**డా. జక్కు రామకృష్ణ, రచయిత**
**918309176126**
**మానాప్రెగడ సాహితి, రచయిత్రి**
**9989370358**
**ఇట్లు**
**కాపుగంటి ప్రకాష్,**
**ప్రధాన కార్యదర్శి, గురజాడ సాంస్కృతిక సమాఖ్య**
**విజయనగరం**

## బతుకు పుస్తకం

బతుకు పుస్తకపు
పేజీల నిండా
ఎన్ని అనుభూతుల రంగులో..
ఎన్ని అనుభవాల పరంపరలో..!
కలలతోనో..కన్నీళ్లతోనో
నిండిన పేజీలు
అక్షరాలకందని దుఃఖ సంకేతాలు

కొన్ని పేజీల్లో మెరుపులుంటాయి
అవి దిగులు మేఘాల ను కరిగించి
పారవశ్యాన్ని వశీకరించుకుంటాయి
అక్కడక్కడా సునామీలూ ఉంటాయి
రాయక తప్పని చేదు సారాంశాలుంటాయి

ఒక్కోచోట
సూర్య కిరణాల ప్రసరణలుంటాయి
చందమామ వెన్నెల పువ్వులు..
ఆకాశమంతా ఆక్రమించిన నక్షత్రాల గుంపులు
పుస్తకాన్ని నిండారా పరిమళభరితం చేస్తుంటాయి

కొన్ని పేజీలు ఎందుకో..
ఎప్పుడూ ఖాళీగా నే ఉంటాయి
ఏమి రాసినా.. ఎంత రాసినా
కాగితపు గుండెలపై యిమడలేని
నిర్లిప్తత లోంచి జారిపోతుంటాయి
సంతకం లేని ప్రేమలేఖలా
అస్పష్టతను అలుముకొని
దిక్కుతోచక .. దిక్కులు చూస్తుంటాయి

**సునీత గంగవరపు -**

# ప్రేమతోటలో

నేను
తోట గేటు వద్దకు వెళ్ళగానే
కవిరాజు వచ్చాడంటూ
పూల మొక్కలు
లేతకొమ్మల చేతులు ఊపుతూ
స్వాగతించాయి
రంగు రంగుల పూలు రాగాలు తీస్తూ
పరిమళాల సందేశాలు
పంపుతున్నాయ్ పోటీపడుతూ...
తోడుగా వుంటామని
తోడుకుని వెళ్ళమని
దారిలో పొన్నాగపూలచెట్టు
నాపై పూలవర్షం కురిపించింది
బంతులు చేమంతులు
చేయందిస్తున్నాయ్
మా చెలికాడవు నీవేనంటూ...
గులాబీలు రెక్కలతో ఎగిరొచ్చి
గుండెలపై వాలాయి ప్రేమగా
మా కృష్ణుడవైనా
కృష్ణ శాస్త్రివైనా నీవేనంటూ
పచ్చిక పానుపు పరచి
నన్ను మచ్చిక చేసుకుంటోంది. ..
ఆకుపచ్చని ప్రేమలో. ...
గడ్డి పూలు సైతం
నీ కవితాపాదాల ముద్దులిమ్మంటూ
విరహవేదనలు పోతున్నాయ్
సరికొత్త పుష్పవిలాపం రాయమని
సన్నజాజితీగ సన్నగా నవ్వింది
నన్ను చూసి ...
సుగంధాలను నా ఒంటికి రాస్తూ
గోముగా నన్ను పెనవేసుకుంది
ఇంతలో మొగలిపూలపొద
సరసర సర్పంలా వచ్చి కాటేసింది
తీయని గాయాన్ని చేస్తూ. ...
నా గుండెల్లో
గుచ్చుకొన్న పూలబాణాలే
నా మెడలో అలంకరించాయి
పూలహారాలై మోహస్పర్శ లో
ఆ కొంపొండు గోడవారగా
కాగితం పూలు
దీనంగా వేడుకుంటున్నాయ్
మేము పూజకు పనికిరాని పూలమంటూ
ముళ్ళ కంచెలా తప్ప
ఎవరూ మా వైపు కన్నెత్తి చూడరంటూ. ..
పున్నమి జాబిలమ్మ కట్టిన
వెన్నెల ఊయల ఊగుతూ నేను
ప్రియమైన మొక్కల నెచ్చలులతో
నా మనసు పంచుకున్నాను
"తోటలో మొక్కలు వేరైనా కలిసే పెరిగినట్టు
పూలు వేరైనా పూల హృదయం ఒక్కటే
తోటమాలి ఒక్కడే
రోజా పూచి రాలే పూల లా
ఈ లోకంలో అనుబంధాలన్ని అశాశ్వతమే
ఈ ఎడారిబతుకు యానంలో
అందరం సందర్శకులమే
ఇది తోటమజిలీ మాత్రమే
మీ ఆకుపచ్చని ప్రేమను
మొక్కలు గా నాటుకుంటాను
నా హృదయ క్షేత్రంలో
ఒక అక్షరాల తోటను పెంచుకుంటాను
మీ ప్రేమ గురుతుగా
నిత్యం విశ్వప్రేమలో విహరిస్తూ....

**సరికొండ నరసింహ రాజు**

విశాఖ సమాచారమ్

మంగళవారం 8-11-2022

# పుణ్యాం వెల

కాశీ పట్టణం లో ధనవంతుడు అయిన ఒక బ్రాహ్మణుడు వుండేవాడు.అతను ప్రతీ రోజు దాన ధర్మాలు చేసేవాడు. దానికి తోడు మిక్కిలి దైవ భక్తి కలవాడు మరియు యజ్ఞ యాగాదులు కూడ చేసేవాడు.ఒక యాగంలో అన్నీ దానం చేయటంతో కుటుంబ పోషణకు అతడి వద్ద డబ్బులు లేకుండా పోయాయి. పక్క ఊరిలో ఒక పెద్ద వ్యాపారి నివసిస్తున్నాడని అతడు ఇతరుల పుణ్యంను కొని ధనం ఇస్తాడని బ్రాహ్మణుడి భార్య అతనికి చెప్పి వారి వద్దకు వెళ్లి మీ పుణ్యాలు అమ్మి కొంత డబ్బు తీసుకురండి, తద్వారా వ్యాపారం మళ్లీ ప్రారంభం చేయవచ్చునని సలహా ఇస్తుంది. బ్రాహ్మణుడు మాత్రం తను చేసిన పుణ్యంఫలం అమ్మడానికి ఇష్టపడలేదు, కానీ భార్య ఒత్తిడి మరియు పిల్లల బాధల కారణంగా అతను పుణ్యంఫలం అమ్మడానికి సిద్ధ పడక తప్పలేదు. దారిలో తినడానికి భార్య ఇచ్చిన నాలుగు రొట్టెలు తీసుకొని ప్రయాణం అవుతాడు. అతను నడుచుకుంటు అడవిలోనుండి పోయేవేళ ఆకలి కావటంతో ఊరికి చేరేలోపు భోజనం ముగించాలి అనుకుని రొట్టె తీయగానే ఒక కుక్క వచ్చి తన మూడు కుక్కపిల్లలతో ఎదుట నిలబడుతుంది. పిల్లలు చాలా చిన్నవి కావడంతో వాటిని వదిలి ఊరులోకి వెళ్లలేకపోయినట్టుంది. దానిని అలా చూడగానే బ్రాహ్మణునికి బాధగా అనిపించి అతను కుక్క పై కుక్కపిల్లల కోసం జాలిపడి, తన దగ్గర ఉన్న రొట్టెల నుండి ఒక రొట్టెను కుక్కకు ఇస్తాడు. కుక్క చాలా రోజులుగా ఆకలితో ఉండటంతో, కుక్క త్వరగా రొట్టె తినేసింది, కానీ ఇంకా ఆకలితో ఉండటంతో బ్రాహ్మణుడి వైపు చూపసాగింది. బ్రాహ్మణుడు జాలిపడి రెండవది, తరువాత మూడవది, చివరి నాల్గవది అలా మొత్తం రొట్టెలు కుక్కకు వేసి తను మాత్రం కేవలం నీరు త్రాగి వ్యాపారి ఉన్న వూరికి చేరుకొంటాడు. బ్రాహ్మణుడు వ్యాపారితో తన పుణ్యాన్ని అమ్ముకోవడానికి వచ్చానని చెప్పుతాడు. అప్పుడు వ్యాపారి నేను పనిలో ఉన్నాను, సాయంత్రం రండి, నేను మీ పుణ్యఫలం కొంటాను అని అంటాడు. మధ్యాహ్నం వ్యాపారి ఇంటికి భోజనానికి వెళ్లి తన పుణ్యాన్ని విక్రయించడానికి ఒక బ్రాహ్మణుడు వచ్చాడని భార్యతో చెప్పుతాడు. అతని దగ్గర నేను ఏ పుణ్యం కొనాలి చెప్పు అని సలహా అడుగుతాడు. వ్యాపారి భార్య చాలా గొప్ప పతివ్రత స్త్రీ. ఈరోజు బ్రాహ్మణుడు రొట్టెలన్నీ కుక్కకు ఇచ్చి చాలా పుణ్యం సంపాదించుకున్నాడని కండ్లు మూసుకొని ధ్యానం చేసి తెలుసుకొంటుంది. కుక్కలకు రొట్టెలు వేసిసంపాదించిన పుణ్యం ను బ్రాహ్మణుడి నుండి కొనమని తన భర్తకు చెబుతుంది. సాయంత్రం బ్రాహ్మణుడు తన పుణ్యాన్ని విక్రయించడానికి వచ్చినపుడు వ్యాపారి ఇలా అంటాడు. ఈరోజు నువ్వు చేసిన యజ్ఞం యొక్క పుణ్యాన్ని నేను కొనాలని అనకొంటున్నాను. దానికి బ్రాహ్మణుడు నవ్వి ఇలా అంటాడు. నా దగ్గర యజ్ఞానికి సరిపడ ధనం ఉంటే నీకు పుణ్యం అమ్మడానికి వచ్చేవాడినా అని. మీరు ఈరోజు ఆకలితో ఉన్న కుక్కకూ ఆహారం పెట్టి ఆ కుక్కను, దాని పిల్లలను నువ్వు రక్షించావు అదే యజ్ఞం అని వ్యాపారి అంటాడు. నువ్వు సంపాదించిన ఆ పుణ్యాలన్నీ నేను కొనాలని అనుకొంటున్నాను అని అంటాడు. బ్రాహ్మణుడు పుణ్యం అమ్మడానికి అంగీకరిస్తాడు. దానికి బదులుగా నీకు నాలుగు రొట్టెల బరువుకు సమానంగా వజ్రాలు, ముత్యాలు ఇస్తానని వ్యాపారి అనటం దానికి బ్రాహ్మణుడు కూడ అంగీకరించడం జరిగిపోతాయి. నాలుగు రొట్టెలు తయారు చేసి త్రాసులో కాటాకు ఒక ప్రక్కన ఉంచబడతాయి. రెండవ దానిలో, వ్యాపారి ఒక సంచీ నిండా వజ్రాలు, ముత్యాలు మరియు ఆభరణాలు ఉంచుతాడు. త్రాసు యొక్క కాటా కొంచెం కూడ కదలదు. రెండవ సంచీ ఉంచిన కూడ కాటా కొంచెంకూడ కదలక పోయేసరికి వ్యాపారి తన దగ్గర వున్న ఆభరణాలు అన్నీ రెండో దిక్కున వుంచినా కూడ కాటా అసలుకే కదలదు. అది చూసిన తర్వాత అక్కడ వున్న వారందరు ఆశ్చర్య పోతారు. అప్పుడు బ్రాహ్మణుడు వ్యాపారితో, లినేను నా మనసు మార్చుకున్నానులి.ఇప్పుడు నా పుణ్యాన్ని నీకు అమ్మడం నాకు ఇష్టం లేదు అని రిక్త హస్తాలతో తన ఇంటికి ప్రయాణం అవుతాడు. ఇంట్లోకి అడుగు పెట్టగానే భార్య తనతో గొడవ పడుతుందేమోనని భయపడి,దారిలో కుక్కకి రొట్టెలు ఇచ్చిన చోటు నుంచి కొన్ని గులకరాళ్లు, బండలను ఏరుకుని దానితో ఒక మూటనూ తయారు చేసి ముడి వేస్తాడు. ఇంటికి చేరుకోగానే అతని భార్య పుణ్యాన్ని అమ్మి ఎంత సంపాదించావు అని అడుగటం తో ఆ రాళ్ల మూటను భార్యకు ఇచ్చి అప్పు దొరుకుతుందేమోనని గ్రామం లోకి వెళ్ళుతాడు. ఇక్కడ అతని భార్య ఆ మూటను చూసి ఆగలేక, భర్త వెళ్లగానే ఆ మూట తెరిచి చూస్తుంది. ఆ మూట నిండా వజ్రాలు, నగలు ఉండటం తో ఆమె సంతోషానికి అవధులు లేకుండా పోతాయి. బ్రాహ్మణుడు ఇంటికి తిరిగి రాగానే అతని భార్య మీ పుణ్యానికి ఇంత మంచి ధర ఎవరు చెల్లించారని అడుగుతుంది.మీకు ఇన్ని వజ్రాలు మరియు ఆభరణాలు ఎక్కడ నుండి వచ్చాయి. దానికి ఆశ్చర్య పోయిన బ్రాహ్మణుడువజ్రాలు, నగలా ఎక్కడ ఉన్నాయో చూపించు అని అంటాడు భార్యతో భార్య తన ముందు ఉన్న మూటను విప్పగానే అందులోంచి విలువైన ఆభరణాలు బయట పడటంతో బ్రాహ్మణుడు కూడా ఆశ్చర్యపోతాడు. అప్పుడు అతను తన భార్యకు జరిగిన విషయాలు అన్నీ పూస గుచ్చినటుల చెబుతాడు. విపత్తు సమయంలో తన పుణ్యంను విక్రయించమని అతనిని బలవంతం చేసినందుకు అతని భార్య చాలా బాధపడుతుంది.

ఇదీ కథ: నిజానికి ఇది కథ కాదు. జీవితం. ఈ కలిలో, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టండి. ఆపదలో ఉన్న వారికి సాయం చెయ్యండి. మీకు ఎంత డబ్బున్నా ఇహలోక ప్రయాణానికే. మీ డబ్బును ఎవరైనా దొంగిలించవచ్చు. కానీ, మీ పుణ్యాన్ని ఎవరూ దొంగిలించలేరు. అందుకే, మీ దగ్గర ఉన్న డబ్బును పుణ్యంగా మార్చుకోండి. పరలోక ప్రయాణానికి ఆ పుణ్యం తోనే టిక్కెట్టు కొనుక్కోండి. దేవుడు మనల్ని పరీక్షిస్తాడు, మనం ఆ పరీక్షలో ఉత్తీర్ణులైతే, మనల్ని శాశ్వతంగా ఆశీర్వదిస్తాడు.

# చొంపి నుండి అరకు వేలి వరకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** పార్టీ అరకు వెళ్లి అసెంబ్లీ ఇన్చార్జి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కోర్రా రఘురాం ఆధ్వర్యంలో ఈరోజు అరకువేలి మండలము చొంపి పంచాయతీ చొంపి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం అయింది ఈ సందర్భంగా కే రఘురాం మాట్లాడుతూ చొం పంచాయతీ మాడగడ పంచాయతీ బస్కి పంచాయితీ శిరగం నాలుగు పంచాయతీ గ్రామాలకు వెళ్ళు రహదారిఅనుకొని ఉన్న చొంపి బ్రిడ్జి చాలా పూర్వకాలంలో నిర్మాణం చేపట్టింది ఈ బ్రిడ్జి కూలిపోయేప్రమాదంలో ఉంది నూతన బ్రిడ్జి నిర్మాణము తక్షణమే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము బస్కి నుండి అరకు వేలి వరకు రహదారి సౌకర్యం చాలా అస్తవ్యస్తంగా ఉంది గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాలు సరి అయినరహదారి సౌకర్యం లేక గర్భిణీ స్త్రీలు రైతులు ఉద్యోగస్తులు విద్యార్థులు మండల కేంద్రానికి చేరుకోవడానికి చాలా ఇబ్బందిగా పడుతున్నారు దీని దృష్టిలో ఉంచుకొని మొదటి విడతగా ఈనెల 10వ తేదీన చొంపి నుండి అరకు వెళ్లి వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది ఈ పాదయాత్రకు వివిధ రాజకీయ పార్టీనాయకులు ప్రజా సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా మీడియా మిత్రులద్వారా తెలియజేస్తున్నాము గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేడా బారికి భీమారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపరంగి వెంకట్ బాబు జీ మధు, నాయుడు లంకే సింహాచలం. బి . జగనాధం కే.గాసి. కే పొట్టిగా. గ్రామస్తులు మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు







**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసం రెండవ సోమవారం, కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాల యాలు అన్ని భక్తులతో కిటకిట లాడాయి. వేకువ జాము నుండి భక్తులు ఆలయానికి భక్తులు ఆలయాలకు తల వచ్చి స్వామివారికి పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులశివనామ స్మరణతో ఆలయాల పరిసర ప్రాంతాల ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పట్టణంలోని శ్రీకాశీ విశ్వేశ్వర దేవస్థానం, శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ బోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుండి అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన మహిళ భక్తులు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ శత శాతం నెరవేర్చరని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించిఐదు వసంతాలు పూర్తయిన సందర్భంగా 80 వార్డులో వైసిపి పార్టీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ నీలిమ భాస్కర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రతి పేదవాడిని గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని నవరత్నాలకు రూపకల్పన చేశారని అన్నారు. కేవలం ప్రజల సమస్యలే కాకుండా ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి అర్హులైన వారందరికీ ఈ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాండ్రేగుల కృష్ణ అప్పారావు, దాడి ఈశ్వరరావు, కర్రి గణేష్, బిశెట్టి కృష్ణ అప్పారావు, కర్రి అప్పాజీ, పి ఎస్ కే నాయుడు, పొలిమేర శివ అప్పారావు, కర్రి మోదీ నాయుడు, కొలతల సన్యాసిరావు, విల్లూరి శేఖర్, కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, కర్రి వెంకట్రావు, వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మూడేళ్ళ వైకాపా పాలనలో ఉత్తరాంధ్ర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి" పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేసారు.వైకాపా ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన జిల్లాలో వేలాది మంది రైతులు సాగుకు దూరం అవుతున్నారని ఆరోపించారు. అనకాపల్లి నియోజకవర్గంలోని 100శాతం కౌలు రైతులుకూ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కుంటి సాకులతో లబ్ధిదారులను తగ్గించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. గవరపాలెంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని గ్రోయిన్లు మరమ్మత్తులు చేయకపోవడం వలెనే నీరులేక రైతులు సాగుకు దూరం అవుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్రా రైతులకు జీవనాడి ఐనా సుజల స్రవంతి ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం ఉత్తరాంధ్ర రైతులపై కక్షతోనే గాలికి వదిలేసిందనీ అన్నారు. ఉత్తరాంధ్రలో సాగునీరు అందక ఎండుతున్న ప్రతీఎకరాకు వైఎస్ జగన్ రెడ్డి కారణం అని అన్నారు. రానున్న ఎన్నికలలో ఉత్తరాంధ్ర రైతులే వైకాపాను తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, అర్బన్ జిల్లా కార్యదర్శి పొలారపు త్రినాధ్, రాష్ట్ర టి ఎన్ టి యు సి నాయకులూ ధనాల విష్ణు చౌదరి, మండల తెలుగు యువత అద్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ కశింకోట మండల తెలుగు యువత అద్యక్షులు సిద్దిరెడ్డి సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు,బుద్దిరెడ్డి రామారావు, మళ్ళ శ్రీరాములు తదితరుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత నేత్ర శిబిరం




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర జిల్లాలలో అన్ని వర్గాల వారికి నాణ్యమైన కంటి వైద్యసేవలు అందించడంలో ప్రసిద్ధిగాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నాయుడు తోట, విశాఖపట్నం , యల్ అండ్ టి వారి కార్పొరేట్ సామజిక బాధ్యత పథకం ద్వారా , సహకారముతో నడుపూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. సుమారు 1700 మంది స్కూల్ విద్యార్థులకు నాలుగురోజులపాటు ఉచితముగా కంటి పరీక్షలు నిర్వహించి , అవసరమైన వారికి కళ్ళద్దాలను ఉచితముగా అందజేయనున్నట్లు తెలియపరిచారు.

శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అండ్ గ్రూప్ సీఈఓ కే.బి.న్. మణిమాల ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎల్ అండ్ టి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియచేసారు. విద్యార్థులు ఎప్పుడూ కంప్యూటర్స్ ద్వారా విద్యను అభ్యసించే ఈ భవిష్యత్తులో తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకొని కంటి దృష్టిని మెరుగుపరచుకోవాలని పేర్కొన్నారు. విశాఖపట్నం యూనిట్ అధిపతి వాత్సవ ఈ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు . శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమములో ఎల్ అండ్ టి ఏజీఎం శ్రీనివాస రావు , హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస రావు , డాక్టర్ బిందు , శ్రీ రమేష్ కుమార్, ఏజీఎం, కే బంగార్రాజు, డి. జి . ఎం ( పి. ఆర్ ) , అప్పలరాజు సీనియర్ మేనేజర్ , శంకర్ ఫౌండేషన్ పాల్గొన్నారు.

# అమ్మోనియా ఎనర్జీ అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించుకున్న ఎంసిఎఫ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళూరు కెమికల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (జువారి ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ) అమ్మోనియా ఎనర్జీ అభివృద్ధి చేసే దిశలో కొత్త ప్లాంట్లకు ధీటుగా శక్తినీ పుంజుకుంది. 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్లాంట్ ద్వారా న్యాప్త నుంచి గ్యాస్ ఆధారిత ఆపరేషన్ 2020లో చేపట్టినప్పటికీ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు శక్తి విధానాలను అభివృద్ధి చేసే దిశలో నిర్దేశించిన ఎనర్జీ విధానాల ప్రకారం ప్రస్తుతం టెక్నాలజీని ఉపయోగించి అమ్మోనియారంగంలో దేశ విదేశీ అవసరాలకు అనుగుణంగా ఉత్పాదకత్వం ముందుకు వెళుతుంది. శక్తి వినియోగంలో పది నుంచి 12 శాతం అనగా మిలియన్ టన్నుకు 5.5 గిల్ ఎం సి ఎఫ్ నిర్వహణ జరుగుతుంది. కర్ణాటకలో కెమికల్ ఫెర్టిలైజర్ ఉత్పాదకత కలిగిన ఏకైక ప్లాంట్ ఇది. 1970 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్లాంట్ చుట్టుపక్కల రాష్ట్రా లు అయిన కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలకు కూడా ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సందర్భంగా ప్లాంట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ టీఎం మురళీ ధరన్ మాట్లాడుతూ కొంతకాలం పాటు ప్లాంట్ షట్ డౌన్ కారణంగా 2022 సెప్టెంబర్ 30 వరకు ఆ ప్రభావం ప్లాంట్ నిర్వహణలో కనబడుతుందని, ఉత్పాదకతలో మాత్రం దీటుగా ముందుకు సాగుతూ ఈ ఏడాది చివరి నాటికి మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ రహదారి మరమ్మత్తు కోరుతూ అఖిల పక్ష నేతల నిరసన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సుంకరమెట్టు జుంక్షన్ వద్ద జాతీయ రహదారుల మరమ్మత్తు కోరుతూ అఖిల పక్ష నేతలు ధర్నా నిర్వహించారు .సిపిఐ సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ, బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ సూదికొండ మాణిక్యాలరావు, అమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి పార్లమెంటు కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుట్టా రమణ, రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు వాయిబోయిన శేఖర్ తదితరులు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు అనకాపల్లి నుండి విశాఖ వెళ్ళే ప్రదాన రహదారి, అనకాపల్లి నుండి విజయనగరం వెళ్ళే రహదారులు చాలా దారుణంగా ఉన్నాయి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు చేసే రహదారులు సంవత్సరములు తరబడి దారుణంగా వుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించు కోకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి రహదారుల నిర్మాణం చేపట్టాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత భాస్కర్, ఆమ్ ఆద్మీ నేత రమణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం మన బాధ్యత సైకిల్ ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణ పై ప్రతి నెల ప్రజలను జాగృతం చేస్తూ హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న అనకాపల్లి గ్రీన్ క్లబ్ సేవలు ఎంతైనా అభినందనీయమని డిఆర్ఓ వెంకటరమణ క్లబ్బు సభ్యులను ప్రశంసించారు. స్థానిక జీవీఎంసీ హైస్కూల్ వద్ద నుండి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణం మన బాధ్యత అనే అంశంతో సైకిల్ ర్యాలీ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని డి ఆర్వో వెంకటరమణ గ్రీన్ క్లబ్ జెండా ఊపి ప్రారంభించారు. క్లబ్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కోస్టల్ బ్యాంకు మేనేజర్ మురళి మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు పర్యావరణం బాధ్యతగా తీసుకోవాలని పెళ్లి రోజు లకు పుట్టిన రోజులకు అట్టహాసంగా ఖర్చులు చేసే బదులు ఆరోజు మొక్కలు నాటడం ఎంతో మేలని అన్నారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కొణతాల ఫణి భూషణ శ్రీధర్, క్లబ్ సభ్యులు బీరా వినోద్ కుమార్ కాండ్రేగుల సత్యనారాయణ, శేష సాయి ,సత్తిబాబు, కర్రీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ర్యాలీ లో సుమారు 70 మంది పర్యావరణ ప్రియులు సైకిల్ పై పర్యావరణం మన బాధ్యత అనే ప్లెకార్డులతో ఉత్సాహంగా పాల్గొన్నారు

# ఎన్టిపిసిలో ఘనంగా 48వ రైజింగ్ డే



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** దేశంలోని అతిపెద్ద ఎనర్జీ సమ్మేళనం 48వ రైజింగ్ డేని సోమవారం సింహాద్రి ఎన్టీపీసీలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బెలూన్‌ల విడుదల, ఎన్‌టీపీసీ పతాకావిష్కరణ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో చీఫ్ జనరల్ మేనేజర్ జీసి ఛౌక్స్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ యొక్క 4 దశాబ్దాల అద్భుతమైన చరిత్రను మరియు 62910 మెగా వాట్స్ వరకు ప్రయాణాన్ని వివరించారు. ఈ ఘనత సాధించడానికి ఉద్యోగులందరూ సాధించిన విజయాలు మరియు సహకారాలను గుర్తు చేశారు ఎన్టీపీసీ యొక్క ఫ్రంట్ రన్నర్ ప్రాజెక్ట్‌గా, సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ యొక్క విజయాలు మరియు భవిష్యత్తు ప్రయత్నాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం, హెచ్ ఓ డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# టి. నగరపాలెం లో ఫ్యామిలీ కాన్సెప్ట్ ప్రోగ్రాం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం, టి. నగరపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే ప్రోగ్రామ్ను ప్రభుత్వ డాక్టర్లచే నిర్వహించ బడినది. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దాట్ల వెంకట శివ సూర్యనారాయణ రాజు,(వాసు రాజు)గ్రామ సర్పంచ్ పాట్నూర్ ఛాయా గౌతమి చంద్రశేఖర్ ఎంపీటీసీ పల్లా నీలిమ సన్యాసిరావు, దాకమర్రి ఎంపీటీసీ చెల్లూరి నగేష్ బాబు, టి. నగర్పలెం, మాజీ ఎంపీటీసీ కోరాడ అప్పల నరసయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బాయన మంగపతిరావు, భీమిలి మండల సంయుక్త కార్యదర్శి ఇదిపల్లి నానాజీ, తాళ్లవలస పిహెచ్.సి. డాక్టర్ మల్లికార్జున్, 104 డాక్టర్ శివరామకృష్ణ, భీమేశ్వర రావు (డి పి ఎం ఓ) ఏఎన్ఎం రమణకుమారి, ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఈ నెల 11న ప్రధాని మోడీ కార్యక్రమం విజయవంతం చేయాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 11న భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలకాలని భారతీయ జనతాపార్టీ శ్రేణులు రోడ్ షో భారీగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు భీమిలి నియోజకవర్గం కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు తెలియజేశారు.

భీమిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర సంఘటన ప్రధానకార్యదర్శి మధుకర్ ముఖ్య అతిథిగా పాల్గొని భీమిలి ముఖ్యనాయకులతో మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నుండి శక్తి మేరకు పనిచేసి అధిక సంఖ్యలో ప్రధానమంత్రి యొక్క రోడ్ షోకు తీసుకురావాలని అన్నారు, భీమిలి నియోజకవర్గం నాయకులందరూ ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేసే 11 వ తారీఖున సాయంత్రం జరిగే ప్రధానమంత్రి రోడ్ షో ను జయప్రదం చేసి మోడీ గారికి ఘనంగా స్వాగతం పలకాలని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర యువమోర్చ అధ్యక్షులు సురేందర్ మోహన్, రాష్ట్ర దళితమోర్చ ప్రధానకార్యదర్శి చక్రవర్తి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్, మత్స్యకార సెల్ జిల్లా కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత, బండారు అనిల్ కుమార్, అన్నదేవర సురేందర్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గండికోట పవన్ కుమార్, ఎస్సీ మోర్చ నాయకులు యండా అప్పారావు, కిసాన్ మోర్చ నాయకులు ప్రసాద్ రావు పట్నాయక్, నాయకులు కలిగట్ల అప్పారావు, అనిల్ రాజు పోలుబోతు విజయ, తీగలు ప్రభాకరరావు, చెన్నా రాము, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కు 90 దరఖాస్తులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 90 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి. అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లి పాచిపెంట మండలం పద్మాపురం పంచాయతీ మాలమామిడి గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామంలో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం వలన మోసూరు గ్రామానికి వలస రావడం జరిగిందని, రేషన్ కార్డులు మోసూరు గ్రామ పంచాయితీ ఇందిరమ్మవలస చిరునామాగా మార్చి మోసూరు డిపోకు రేషన్ సరుకులు ఇప్పించాలని కోరారు. జియ్యమ్మవలస మండలం పనుగులగూడ గ్రామానికి చెందిన ఎం.రామారావు గడిసింగుపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 189 ప్రభుత్వ భూమిని సర్వే చేసి గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. మక్కువ మండలం పనసబద్ర గ్రామానికి చెందిన కే.పార్వతి అర్జీ సమర్పిస్తూ పట్ట నెంబర్ 275 రీ సర్వేలో నా భూమిని చేర్చినట్లు కనిపించడం లేదని పేరు రీ సర్వేలో చేర్చాలని కోరారు. కొమరాడ మండలం లాబేసు గ్రామానికి చెందిన బి.మోహన్ రావు ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయాలని అర్జీ అందజేశారు.మక్కువ మండలం కోయ్యనపేట గ్రామానికి చెందిన కె.లక్ష్మణమ్మ నా భర్త మరణించారని వితంతు పింఛను ఇప్పించాలని కోరారు.సీతానగరం మండలం ఆర్ వెంకంపేట గ్రామానికి చెందిన ఎం.రామ్, దివ్యాంగుడినై యున్నానని నాకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కొమరాడ మండలం కుంతేసు గ్రామానికి చెందిన బి.గోపీచంద్ రేషన్ కార్డ్ మంజూరు చేయాలని కోరారు. వీరఘట్టం మండలం వీరఘట్టం గ్రామానికి చెందిన వి.శోభారాణి వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు.పార్వతీపురం పట్నంలో పందులు బెడద ఉందని రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని ఎం.రమేష్ కుమార్ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు కొనుగోళ్లలో దళారుల దోపిడీ లేకుండా చూడండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులు చెరుకు కొనుగోళ్లలో దళారుల దోపిడి లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్ సిరిపురపు గౌరీ శంకర్, మండల శరత్ బాబు, రాగోలు రాంబాబు, ఎస్. గణేష్ తదితరులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో సీతానగరం మండలం, లచ్చయ్యపేటలోని ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ రైతుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం వలన తరతరాలుగా నమ్ముకొని చెరుకు పండిస్తున్న షుగర్ ఫ్యాక్టరీ మూతపడిందన్నారు. ఇక్కడ చెరుకు పండించిన రైతులు సంకిలి షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించడం అనేది వ్యయ ప్రయాశలతో కూడుకున్న వ్యవహారమన్నారు. కాబట్టి ఎప్పటిలాగే ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని అన్ని తూనిక కేంద్రాల్లో చెరుకు కొనుగోలు చేయాలన్నారు. నాలుగు ఐదు కేంద్రాల్లో చెరుకు కొనుగోలు చేస్తే రైతులు ఇబ్బంది పడే ప్రమాదం ఉందన్నారు. అటువంటి సమయాల్లో రైతులు ఒత్తిడికి లోనవుతారన్నారు. ఆ ఒత్తిడిని సొమ్ము చేసుకునేందుకు కొంతమంది దళారులు రంగ ప్రవేశం చేసి కంపెనీ ఉద్యోగులతో గుమ్మక్కై మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. గతి ఏడాది క్షేత్రస్థాయిలో జరిగిన ఇబ్బందుల్ని పర్యవేక్షణలోకి తీసుకొని ఈ ఏడాది చెరుకు కొనుగోలులో దళారీ వ్యవస్థ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఈ నెలలోనే గానుగు ప్రారంభమవుతున్న దృష్ట్యా చెరుకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. రూ. 3500లు వరకు మద్దతు ధర ఇవ్వాలని కోరారు. అలాగే పాత బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారని ప్రశ్నించారు. యాజమాన్యం ఇక్కడ రైతులకు సకాలంలో కటింగ్ ఆర్డర్లతో పాటు లారీలు పంపించేలా చర్యలు చేపట్టాలన్నారు. జనవరి నెల నాటికి మొత్తం వ్యవహారం పూర్తయితే రైతులు మిగతా సాగు పై దృష్టి సారిస్తారన్నారు. దాదాపు లక్ష 50 వేల టన్నులు చెరుకు ఉత్పత్తి చేస్తున్న ప్రాంతంలో ఉన్న చెరుకు ఫ్యాక్టరీని మూత వేయడమనేది ప్రభుత్వ వైఫల్యం అని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతు వ్యవసాయానికి దూరమైతే తిండిగింజలు కూడా కరువయ్యే ప్రమాదం ఉందని, రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మధ్యలో వచ్చిన దళారులు లాభపడుతున్నారని, రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దేనికి స్పందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ అడాది చెరుకు కొనుగోలు సంబంధించి మధ్యవర్తులు లేకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు. బకాయిలు త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

## 19 నుండి ఎన్.ఎఫ్.ఎస్. ఏ కార్డుదారులకు బియ్యం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్. ఏ) క్రింద రేషన్ కార్డులు కలిగిన వారికి నవంబరు 19 నుండి 28 వరకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్న ఎన్.ఎఫ్.ఎస్.ఏ కార్డుదారులు అందరికీ ప్రధాన మంత్రి కళ్యాణ్ అన్న యోజన (పి.ఎం.జి.కె.ఏ.వై) క్రింద కేంద్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన చెప్పారు. ఒక్కొక్క లబ్దిదారునికి ఐదు కిలోల చొప్పున నవంబరు 19 నుండి 28 వరకు చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ జరుగుతుందని వివరించారు. సందేహాలు ఉంటే జిల్లా పౌర సరఫరాల అధికారి లేదా సంబంధిత తహశీల్దార్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మన శరీరంలో కాలేయం ఎలా పని చేస్తుంది

ప్రియమైన మనిషికి నమస్కారం, నా పేరు కాలేయం. నన్ను కారజ్యం అని కూడా పిలుస్తుంటారు. ఆయుర్వేద వైద్యశాస్త్రంలో 'యకృత్' అనీ, ఆధునిక వైద్యశాస్త్రంలో 'హెపాట్' అ అంటుంటారు. ఒక యంత్రం పనిచేయడానికి దానికి 'లివర్'లు ఎంత అవసరమో, మీ శరీరం సక్రమంగా నడవడానికి నేను మీకు అంతే అవసరపడ్తున్నాను... అందుకని నన్ను 'లివర్' అని కూడా వ్యవహరిస్తుంటారు. నిజానికి నేను మీ శరీరానికి ఒక కెమికల్ లేబొరేటరీ నన్నమాట!

మీరు మీ అమ్మ కడుపులో పడినప్పటి నుంచీ నేనూ మీ కడుపులోనే వుంటున్నాను. నా గురించి మీకు తెలియదు. నా ఈ బహిరంగ లేఖను మీరు పూర్తిగా చదవబోయే ముందు నా గురించి మీకు పరిచయం చేసుకొంటున్నాను అందుకే! అవును...! నేనే మీ లివర్నే... మీకీ ఉత్తరం రాస్తున్నాను..

నా జీవితం కొవ్వొత్తిలాంటిది. మీకు వెలుగునిస్తూ కొవ్వొత్తి తాను కరిగిపోవడం లేదూ... నేనూ అంతే! మీ కోసం అహరహం అవిశ్రాంతంగా, అవిరామంగా అలుపెరగ కుండా పనిచేస్తున్నాను. అయినా, మీరు నా కోసం ఏం చేస్తున్నారని ఏనాడూ ఒక్కసారి అడగలేదు. అడగందే అమ్మయినా పెట్టదని మీ మనుషులే సామెతలు -జీర్ణత చెప్తూ వుంటారుగా... అవన్నీ నాకు తెలుసు. అందుకే మీకీ విధంగా బహిరంగ లేఖ రాయడానికి సాహసం చేస్తున్నాను.

మీరు గురించి ఆలోచించడానికి ముందు నేనెక్కడుంటానో మీరు తెలుసు కోవాలి.నేను మీ కడుపులో కుడివైపున పై భాగాన, కుడి ఊపిరితిత్తికి కింద నిశ్చలంగా

వుంటాను. ఇక్కడ కూర్చుని నా విధులు నేను నిర్వర్తిస్తున్నాను. మీరు మెలకువగా వున్నా నిద్రిస్తున్నా. ఏ పనిచేస్తున్నా నా విధులేవీ ఒక్కక్షణం ఆగవు. నేనాగిన క్షణాన మీ జీవితం అతలాకుతలం అయిపోతుంది. అదే నా భయం... మీరు జీవించి వున్నంత కాలం మీ కంటే బలంగా నేను వున్నప్పుడే మీరు ఆరోగ్యవంతులుగా రాణించగలుగుతారు. ఈ రహస్యాన్ని మీరు గుర్తించడం లేదనేదే నా ఆరోపణ!

మీరు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా నేను తట్టుకోగలుగుతున్నాను కాబట్టే మీ శరీరంలో జీవనక్రియలన్నీ యధాతథంగా జరిగిపోతున్నాయి.

1. మీరు అమ్మకడుపులో పసిగుడ్డుగా వున్నప్పుడు మీకు ఎర్ర రక్తకణాలను ఏర్పాటుచేసింది నేనే!

2. పాత ఎర్ర రక్తకణాలను తొలగించి కొత్త కణాలను సృష్టించి మీ రక్తాన్ని నిత్య నూతనంగా తాజాగా నిలుపుతోంది నేనే. ఇనుము వంటి రక్తవర్ధకాల్ని నాలోనే నిలవబట్టి ఎర్రరక్తకణాలను తయారు చేస్తాను.

3. మీ రక్తానికి నేనే పుట్టింటిని... అని మీరు ఇప్పటికైనా గ్రహించారనుకుంటాను.

4. అంతేకాదు, సూది గుచ్చుకున్నంత చిన్న గాయం అయితే చాలు ఆ గాయంలోంచి రక్తం ధారాపాతంగా కారిపోతుంది. అలా జరగకూడదని అరనిమిషంలో రక్తం గడ్డ కట్టుకునేలా నేనే ఏర్పాటు చేస్తాను. ఇలా రక్తానికి గడ్డకట్టుకునే లక్షణం. లేకపోతే పార్లమెంట్లో సైతం ముష్టియుద్ధాలకు తలపడే మీ మనుషులు ఏనాడో రక్తహీనులై పోయుండేవారు. విటమిన్ 'కె', ఫైబ్రినోజన్ అనే పదార్థాల్ని ఉపయో గించి 'ప్రోత్రాంబిన్ అనే రసాయనాన్ని నేనే తయారుచేశాను. ప్రోత్రాంబిన్ వలన బైటకు స్రవించే రక్తాన్ని గడ్డకట్టించి నేను ఆపగలుగుతాను.

5. జీర్ణ ప్రక్రియకు అత్యంత ముఖ్యమైన 'బైల్' అనే పదార్థాన్ని నేను తయారుచేసి పేగుల్లోకి విడుదల చేస్తాను. 'బైల్' లేకపోతే మీకు తిండిప్రాప్తి వుండదు. కామెర్ల వ్యాధిలో 'బైల్' రసాయనం పేగుల్లోకి విడుదల కాకపోవడం వలనే ఆకలి లేకుండా పోతోంది.

6. మీరు తీసుకునే పిండి పదార్థాలను గ్లూకోజ్ గా మార్చడం నా విధి. ఈ విధంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయి తగ్గిపోయి మీరు నిస్సత్తువతో కూలిపోకుండా నేనేకాపాడుతున్నాను.

7. అన్నట్లు జలోదరం వ్యాధి రావడానికి కారణం కూడా మీ మనుషుల్లో నా "లివర్ సోదరులు" దెబ్బతినడమేనని మీకు మరోసారి గుర్తుచేస్తున్నాను.

నేనే కాదు, మీ శరీరంలోని అవయవాలన్నీ బలసంపన్నంగా వుండేందుకు తీసుకోదగిన జాగ్రత్తల గురించి మీరు తెలుసుకోలేకపోతే మీరు, మీతో పాటు మేమూ.. ఎంత గానో నష్ట పోతం అందుకే, నేనూ మీరూ కూడా బలంగా వుండేందుకు కావలసిన సూచనలిద్దామని మీకు ఉత్తరం రాయడానికి పూనుకొన్నాను.

మెంతికూరని తరచూ వాడుకోవడం, మెంతుల్ని నానబెట్టి మొక్కగట్టి మెత్తని పేస్టులా చేసి 1 చెంచా మోతాదులో రెండుపూటలా తీసుకోవడం... చేస్తే మీ కరువులో బలిపశువుగా మారిపోతున్న నాలో (లివర్) వచ్చే అనారోగ్యకరమార్పులన్నీ నెమ్మదిస్తాయి. ముఖ్యంగా పొగత్రాగేవారు, మద్యపానం చేసేవారు, అతిగా మందులు వాడవలసివచ్చే అనారోగ్యతో బాధపడ్తున్నవారూ ఈ విధంగా నా గురించి శ్రద్ధ తీసుకోవడం అవసరం.

2. వస కొమ్మును అరగదీసి, గంధం (పేస్ట్) తీసి 1/2 చెంచా మోతాదులో తేనె కలిపి రెండు పూటలా తింటే మీ లివర్ పైనన నేను నూరేళు ్ర బలంగా జీవిస్తాను.

. 3. సోంపు (పెద్ద జీలకర్రలా వుంటుంది)ని దోరగా వేయించి 1 చెంచా మోతాదులో రోజు తినండి. ఇంక నాకు అనారోగ్యం అనేదేరాదు.

4. అల్లంని మెత్తగా దంచి, తగినంత ఉప్పు కలిపి, 1 చెంచా పొడిని అన్నం మొదటి మద్దలో నేతితో రోజూ తినండి. మీ కడుపులో వుండే అవయవాలన్నింటికీ మంచిది. ముఖ్యంగా నాలో వచ్చే ఎనలార్జ్మెంట్, కామెర్లు ఔషధంలా పనిచేస్తుంది.

5. నాలో వచ్చే వాపు వ్యాధికి కంద'ని ఆహారపదార్థంగా తీసుకొంటే ఎంతగానో ఉపయోగవస్తుంది.

6 వెల్లుల్లి అల్లం కలిపి దంచి, ఆహారపదార్థంగా తరచూ తీసుకొంటే నేను బలంగా వుంటాను. ఈ మిశ్రమాన్ని అన్నంలో తినలేని వారు శనగ గింజంత మాత్రలు.. చేసుకొని మూడుపూటలా 1, 2 మాత్రలు తీసుకొంటూ వుంటే నాలో జబ్బులేవీరావు

7. గోంగూరను ఉడకబెట్టి పులుసుకూరగా తింటారు. ఇది నేను బలంగా వుండేందుకు తో డ్పడే మంచి ఆహార పదార్థం. గోంగూరలో ఇనుము వున్న సంగతి మీకు తెలుగుగదా!

8.జీలకర్ర, ధనియాలు, వాము, శొంఠి, ఈ నాల్గింటిని సమానంగా తీసుకొన్ని నేతిలో వేయించి, మెత్తగా దంచి, ఉప్పుకలుపుకొని 1-2 చెంచాల పొడిని అన్నంలో తింటే జీర్ణాశయ వ్యాధులనేవే రావు.

9. చింతచెట్టు ఆకుని సేకరించి, నీడన ఎండించి మెత్తగా దంచి ఒక సీసాలోభద్రపరచుకోండి. పావుచెంచా చింతాకుపొడిని తీసుకొని చిన్నముంత (లేక) చిన్నకుండలో వేయండి. ఐదారు ఎండు ద్రాక్ష పండ్లు కూడా వేయండి. కొత్తది 4 అంగుళాల మేకు తుప్పు లేకుండా తెల్లగా వున్నది ఈ కుండలో వేయండి..

ముంతలో 2 గ్లాసుల నీల్ళు పోసి పొయ్యి మీద వుంచి 1/2 గ్లాసు మిగిలేల. మరిగించి మేకు తీసేసి, వడగట్టి, పచ్చిన ఆ కషాయంలో పంచదార కలుపుకొని త్రగండి. ఇలా రోజూ కొన్నాళ్ళపాటు చేస్తే మీ లివర్నైన నాకు ఏనుగంత బలం వస్తుంది. మీకు రక్తపుష్టి కలుగుతుంది. జలోదరం, కామెర్లు, లివర్ జబ్బులన్నింటి లోనూ ఈ ప్రయోగం చేయవచ్చు. ఏ వ్యాధిలేని వారు, పిల్లలక్కూడా దీన్ని, రోజూ చేస్తే వారి ఆరోగ్యం మరింత బాగా వుంటుంది. ఇదే మేకుని శుభ్రం చేసి రోజూ వాడుకోవచ్చు. ఈ కషాయం కాయడానికి సత్తుగిన్నెలూ, స్టీలు గిన్నెలూ వాడవద్దు. చిన్నకుండని మాత్రమే వాడండి.

10. కృష్ణ తులసి (నల్లని తులసి) ఆకులు ఎండించి మెత్తగా దంచి ఆ పొడిని సీసాలో భద్రపరచుకోండి. 1-2 చెంచాల పొడిని రెండు పూటలా తేనెతో తీసుకోండి. నాలో వచ్చే వ్యాధులన్నీ తగ్గుతాయి.

ఇలా చెప్పుకొంటూపోతే నా ఆరోగ్యాన్ని తద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు లనేకం వున్నాయి. కావలసిందల్లా వాటిని పాటించేందుకు మీకు మనసుకావాలి. మనసున్నవారు కాబట్టే మీకిన్ని విషయాలు చెప్పాలని పూనుకున్నాను.

# కార్తీక పౌర్ణమి రోజే చంద్రగ్రహణం.. ఇంతకు పండగను జరుపుకోవచ్చాలి..?

**రాయవరం:** దీపావళి తర్వాత ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమిని జరుపుకుంటారు. అయితే పౌర్ణమికి హిందూ సాంప్రదాయంలో చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ సారి కార్తీక పౌర్ణమి రోజు చంద్రగ్రహం ఏర్పడబోతోంది. దీంతో పండగను జరుపుకోకూడదని శాస్త్ర నిపుణులు తెలుపుతున్నారు.ప్రతి ఏడాదిలో దీపావళి తర్వాత కార్తీక పూర్ణిమ జరుపుకుంటారు. నవంబర్ 8న ఈ సారి కార్తీక పౌర్ణమి సుభ సమయాలు ఏర్పడబోతున్నాయి. ప్రతి సంవత్సరం లాగా గంగ, యమునా మొదలైన పవిత్ర నదులలో స్నానానికి వెళ్తారు. ఇలా చేయడం వల్ల పాపాలు తొలగిపోయి, పుణ్యం లభిస్తుందని హిందూ పురాణాలు చెబుతున్నాయి. అంతేకాకుండా భారతీయులకు అతి పవిత్రమైన దేవ్ దీపావళి పండగను కూడా కార్తీక పూర్ణిమ రోజున జరుపుకుంటారు. అయితే ఈ సంవత్సరం కార్తీక పూర్ణమి రోజున చంద్ర గ్రహణం ఏర్పడబోతోంది. దీంతో కార్తీక పూజలు జరుపుకోవడంలో భక్తులు గందరగోళానికి గురవుతున్నారు. అయితే దీనికి సంబంధించిన మొత్తం సమాచారం మనం ఇప్పుడు తెలుసుకోబోతున్నాం..

**సూతక కాల సమయాలు:** ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో సూతకాలం చంద్రగ్రహణం ప్రారంభం కావడానికి 9 గంటల ముందు ఏర్పడనుంది. సూతక్ కాలంలో పూజలు కార్యక్రమాలు, ఎలాంటి శుభ కార్యక్రమాలు చేయకూడదని పురణాలు చెబుతున్నాయి. గ్రహణ సమయంలో దేవాలయాల ప్రధాన ద్వారాలు కూడా మూసివేస్తారు. భగవంతుని దర్శనం చేయడం నిషేధమని శాస్త్ర నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా ఈ క్రమంలో ఇంటి తలుపు కూడా తెరవకూడదు. ఈ సమయంలో అస్సలు మద్యం సేవించకూడదని నిపుణులు తెలుపుతున్నారు.

**చంద్ర గ్రహణ సమయం:** చంద్రగ్రహణం సాయంత్రం 5.32 గంటలకు ప్రారంభమై 6.19 గంటలకు ముగుస్తుంది. సూతక్ కాలం ఉదయం 8.10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.19 గంటలకు మోక్షం ముగుస్తుంది. ఈ క్రమంలో అస్సలు స్నానాలు చేయకూడదని నిపుణులు తెలుపున్నారు. దీపాలు, ఇతర వస్తువులు దానం చేస్తారు.

# సంపూర్ణ చంద్రగ్రహణం వివరణ



స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక మాసం పూర్ణిమ నాడు మంగళవారం నాడు మేషరాశిలో భరణి,నక్షత్రం మూడవ పాదములో రాహుగ్రస్తంగా సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. ఈ చంద్రగ్రహణం ఉత్తర మరియు తూర్పు ఐరోపా, ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్ మహా సముద్రం, హిందూ మహాసముద్రం, ఉత్తర అమెరికా మరియు దక్షిణ అమెరి కాలోని చాలా ప్రాంతాలలో కనిపిస్తుంది.

భారత దేశంలో ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశంలో చాలా ప్రాంతాల్లో ఈ గ్రహణం కనిపిస్తుంది. అయితే ఈశాన్య రాష్ట్రాలలో ఈ గ్రహణం సంపూర్ణంగా కనిపిస్తే, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పాక్షికంగా కనిపిస్తుంది.

**భారతదేశ కాలమాన ప్రకారం చంద్ర గ్రహణ సమయములు**

చంద్ర గ్రహణ ప్రారంభం : మధ్యాహ్నం 02గంటలు 39 నిమిషాలు

చంద్ర గ్రహణ మధ్యకాలం : సాయంత్రం 04 గంటలు 29 నిమిషాలు

చంద్ర గ్రహణ ముగింపు (మోక్షకాలం) : సాయంత్రం 06 గంటలు 19 నిమిషాలు

అద్యంతం పుణ్యకాలం : 03 గంటల 40 నిమిషాలు

గ్రహణం రోజు అనగా 08-11-2022 మంగళవారం నాడు ఉదయం 10 గంటల వరకు సామాన్య మానవులు అందరూ అన్నపానాదులు ముగించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం మధ్యాహ్నం 12 గంటల వరకు తినవచ్చు. అది కూడా అల్పాహారాన్ని మాత్రమే తీసుకోవాలి. ఈ గ్రహణం మేష రాశి వారు అయిన అశ్విని, భరణి, కృత్తిక నక్షత్ర జాతకుల వారు ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ గ్రహణం చూడరాదు.

గ్రహణ పట్టు ,మధ్య , విడుపుస్నానాలు ఆచరించే వారు యాధావిధిగా స్నానం ఆచరించి, మంత్రానుష్టానములను నిర్వహించుకొవచ్చును.

మీకు ఏదైనా మంత్రానుష్టానం ఉంటే ఆ మంత్రం జపం చేసుకోవచ్చు. యుగధర్మమైన హరేకృష్ణ మహా మంత్రంకి మించిన మరొక మంత్రం లేనే లేదు.

గ్రహణం రోజు అనగా మంగళవారం సాయంత్రం 7 తర్వాత ఇల్లు శుభ్రంగా కడుగుకుని, స్నానం చేసే నీళ్ళలో చిటికెడు పసుపు,రెండు హారతి కర్పూరం బిల్లలను చూర్ణం చేసుకుని నీళ్ళలో వేసుకుని తప్పక అందరూ తల స్నానం చేసుకోవాలి.ఆ తర్వాత ఇంట్లో ఉన్న పూజాగదిని శుభ్రపరచుకుని దేవత విగ్రహాలను,యంత్రాలను "పులికాపి" చేయాలి. శుద్ధమైన నీళ్ళలో చిటికెడు పసుపు వేసి దేవుని విగ్రహాలు, యంత్రాలు ప్రోక్షణ చేసి దీపారాధన అలంకరణం చేసి మహా నైవేద్యం కొరకు బెల్లంతో చేసిన పరమాన్నం వండి దేవునికి నివేదన చేసి హారతి ఇచ్చి మనస్సును ప్రశాంతగా ఉంచుకుని మూడు ప్రదక్షిణలు నిధానంగా చేసి మనస్సులో సమస్త గ్రహదోష నివారణ కలిగించమని సాష్టాంగా నమస్కారం చేస్తూ విన్నవించుకోవాలి,

ఆడవారు సాష్టాంగ నమస్కారం ఎప్పుడు ,ఎక్కడ చేయకూడదు.ఆడవారు కేవలం మోకాళ్ల పైనే చేయాలి.ముఖ్యంగా గర్భిణిలు నిలబడే నమస్కరించుకోవాలి,

ముఖ్యంగా గర్భవతులు ఎలాంటి భయందోళన పడవలసిన అవసరం లేదు. గర్భవతులు ఎవరైన గ్రహణం ప్రత్యక్షంగా చూడ కూడదు, మనస్సును ప్రశాంతంగా ఉంచుకుని ఆధ్యాత్మిక చింతనతో ఉంటే మీకు మరీ మంచిది. గ్రహణ సమయంలో కదలకూడదు, మల, మూత్ర విసర్జన చేయకూడదు. గ్రహణం ప్రారంభానికి ముందే కాలకృత్యాలు తీర్చుకోవాలి. ఎవరినైనా పెద్దవారిని పక్కన కూర్చోబెట్టుకుని వారి ద్వారా సపర్యలు పొందాలి.

ఇంట్లో పూజ అయిన తర్వాత గుడికి, దైవ దర్శనాలకు వెళ్ళే వారు వెళ్ల వచ్చును. మేషం, రాసి వారు తగు గ్రహణ దోష పరిహార ప్రక్రియలను మీకు అనుకూలమైన పండితులను సంప్రదించి దోష పరిహార జప, దానాదులను చేసుకోవాలి.ద్వాదశ రాశుల వారు గోమాతకు బియ్యం, తోటకూర, బెల్లం కలిపి ఆవునకు తినిపించాలి. గోమాత మనం పెట్టిన దాన్యం తినేప్పుడు మూడు ప్రదక్షిణలు చేస్తే సమస్త దోషాలు తొలగిపోతాయి. నరదృష్టి కొరకు కట్టిన గుమ్మడి కాయ లేదా కొబ్బరి కాయలను గుమ్మంపై నుండి తీసివేసి మళ్లి కొత్త వాటిని అనుభవజ్ఞులైన పండితులచే పూజించి ఇంటికి,వ్యాపార సంస్థలకు కట్టుకోవాలి.గ్రహణం తర్వాత మనం ఇంటి రక్షణ కోసం కట్టిన గుమ్మడి, కొబ్బరి కాయలు శక్తి కోల్పోతాయి. కాబట్టి తిరిగి మనకు,మన కుటుంబ సభ్యుల కొరకు ,ఇంటికి, వ్యాపార సంస్థల రక్షణ కొరకు తప్పక కట్టుకోవాలి.

# సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం



**విజయనగరం:** కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం ప్రక్కన, జనవరి 3న సావిత్రీభాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రకటించారు. విగ్రహం ఏర్పాటు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ, దశలవారీగా పట్టణంలోని అన్ని జంక్షన్లనూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద జ్యోతిభా పూలే విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పూలే జంక్షన్‌గా, బాలాజీ జంక్షన్‌కు అంబేద్కర్ జంక్షన్‌గా నామకరణం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా, వారి త్యాగాలను ప్రజలు నిరంతరం స్మరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. పూలే జంక్షన్‌ను కూడా సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ఇప్పటికే నగరంలో చాలా కూడళ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా, ప్రజల సహకారంతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇటీవల అమ్మవారి పండుగకు వచ్చిన లక్షలాది మంది జనం, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, అభినందనలు తెలిపారని చెప్పారు. ఒకవైపు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే, అభివృద్ధి కార్యక్రమాలకూ తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోలగట్ల స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు రూ.200 కనక్షన్లను, రూ.6,000 కొళాయి కనక్షన్లను కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు. తమ ప్రాంతంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే, స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోలగట్ల సూచించారు.

కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, సుంకరి నారాయణస్వామి, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వివిఎస్ ప్రసాద్, దూబే, థమ్మి, పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు : ఎంపీపీ పైల



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మేజర్ పంచాయతీ పరవాడలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం( కుటుంబ డాక్టర్ విధానం) శిబిరాన్ని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికే ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అందుబాటులోకి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూల మార్పులకు నాంది పలికారని , ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేయడంలో భాగంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు , గ్రామాల్లోని వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లలో అందుబాటులో ఉండవలసిన మందులు ,డయాగ్నొస్టిక్ సేవలు ,టేలిమెడిసిన్ సేవల పై వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు , ఈ విధానంపై గ్రామస్తులుకు -ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు ,ఉప సర్పంచ్ బండారు రామారావు , వార్డు మెంబెర్లు పోతల అప్పలనాయుడు, పైల హరీష్, పరవాడ ప్రభుత్వ వైద్యాధికారి రంజిత్, ఏఎన్ఎం రత్నం, వైద్య అధికారులు, ఆశ వర్కర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



**పదునారవరోజు పారాయణము**

**ప్రథమాధ్యాయము**

ఈ విధముగా సూతుడు ప్రవచించిన స్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యాన్ని విని సంతుష్టమానసులయిన శౌనకాది కులపతులు. " సూతమునీ! లోకోత్తర పుణ్యదాయకమైన ఈ కార్తీక పురాణము స్కాందమందేగాక, పద్మ పురాణాంతరవర్తితయై కలదు కదా. దానిని కూడా విశదపరచవే అని ప్రార్థించగా మందస్మిత వదనుడయిన సూతుడు - మునులారా! వైకుంఠుని లీలా వినోదాలూ, మహిమలూ వినే వారికీ, వినిపించే వారికీ విశేష పుణ్యాన్నిస్తాయేగాని - విసుగుని కలిగించవు. భక్తి ప్రపత్తులతో మీరు కోరా లేగాని గురు ప్రసాదిత శక్త్యానుసారం వక్కాణిస్తాను - వినండి. స్కాంద పురాణంలో జనక మహారాజుకు వశిష్ఠుల వారెలా ఈ మహాత్మ్య న్ని బోధించారో, అదే విధంగా పద్మ పురాణంలో సత్యభామకు శ్రీమన్నారాయణుడైన శ్రీకృష్ణ పరమాత్మ ముఖతః ఈ కార్తీక మాస విశేషాలన్నీ వివరించబడ్డాయి.

**పారిజాతాపహరణం**

ఒకానొకప్పుడు నారదమహర్షి స్వర్గం నుంచి ఒక పారిజాత సుమాన్ని తెచ్చి, కృష్ణునికిచ్చి 'ఓ హరీ! నీకున్న పదహారువేల ఎనమండుగురు భార్యలలోనూ, నీకు అత్యంత ప్రియమైన ఆమెకి ఈ పువ్వు నీయవయ్యా' అని కోరాడు. ఆ సమయానికి రుక్మిణీ అక్కడే వుంది. నందనందనుడు నందనవన కుసుమాన్ని రుక్మిణికి కానుక చేశాడు. ఆ సంగతి తెలిసిన సత్యభామ అలిగింది. 'ప్రియమైన భార్యకీయమంటే, తనకీయాలిగాని, ఆ రుక్మిణి యడమేమిట'ని కోపించింది. కృష్ణుడామెకు ఎంత నచ్చ చెప్పినా వినిపించుకోలేదు. పారిజాత వృక్షాన్ని తెచ్చి, తన పెరటిలో పాదుకొలి పేదాకా ఊరుకునేది లేదని బెదిరించింది. అత్యంత ప్రియురాలయిన ఆమె అలుక తీర్చడమే ప్రధానంగా తలంచిన అనంతపద్మనాభుడు - తక్షణమే సత్యభామా సమేతంగా గరుత్మంతుడిని అధిరోహించి - ఇంద్రుని అమరావతీ నగరానికి వెళ్లాడు. పారిజాత వృక్షాన్ని శ్రీకృష్ణుడు కోరగా, స్వర్గసంపదను, భూలోకానికి పం పేందుకు దేవేంద్రుడు అంగీకరించలేదు. తత్ఫలితంగా ఇంద్రోపేంద్రుల నడుమ ఘోరమైన యుద్ధం జరిగింది. ఎట్టకేలకు ఆ తగవులో దేవేంద్రుడు తగ్గి, సవినయ పురస్సరంగా పారిజాతద్రుమాన్ని యాదవేంద్రునికి ఆర్పించుకున్నాడు.

దానవాంతకుడు దానిని తెచ్చి ముద్దుల భార్యామణియైన సత్రాజితి నివాసంలో ప్రతిష్ఠించాడు. అందువలన అమితానందాన్ని పొందిన ఆ అన్నుల మిన్న తన పెనిమిటియైన పీతాంబరునితో చాలా ప్రేమగా ప్రసంగిస్తూ 'ప్రాణప్రియా! నేనెంతయినా ధన్యురాలిని. నీ పదహారు వేల ఎనమండుగురు స్త్రీలలోనూ నేనే నీకు మీదుమిక్కిలి ప్రియతమను కావడం వలన, నా అందచందాలు ధన్యత్వం పొందాయి. అసలీ జన్మలో నీ అంతటివాడికి భార్యను కావడానికి, నీతో బాటు గరుడారూఢవై బొందెతో స్వర్గసందర్శనం చేయడానికి, కథలుగా చెప్పుకోవడమే తప్ప - ఎవ్వరూ ఎప్పుడూ కళ్లారా చూసి ఎరుగని కల్ప - (పారిజాత) వృక్షం నా పెరటి మొక్కగా వుండటానికి ఏమిటి కారణం? నేను నిన్ను తులాభార రూపంగా నారదుడికి ధారపోసినా, అలిగిన ఆవేశంలో నిన్ను వామపాదాన తాడించినా, నువ్వు మాత్రం నా మీద నువ్వు గింజంత కూడా కోపం చూపకుండా ఇలా ప్రేమిస్తున్నావంటే - ఈ నీ ఆదరాభిమానానురాగాలు పొందడానికి నేను గత జన్మలలో చేసిన పుణ్యం ఏమిటి? అదీగాక జన్మజన్మకీ నీ జంటను ఎడబాయకుండా వుండాలంటే నేనిప్పుడింకా ఏమేం చెయ్యాలి? అని అడిగింది. అందుకు ముకుందుడు మందహాసం చేస్తూ - ఓ నారీ లలామా, సత్యభామా! నీవు నన్ను కోరరానిది కోరినా, చెప్పకుండా అడిగినా, ఈయరానిదానిని ఆశించినా కూడా - నీ సమస్త వాంఛలనూ నెరవేర్చి సంతృప్తురాలను చేయడమే నా విధి. అందుకు కారణ నీ పూర్వజన్మమే' అంటూ ఇలా చెప్పసాగాడు.

**సత్యభామా పూర్వజన్మము**

కృతయుగాంత కాలంలో, 'మాయా' అనే నగరంలో దేవశర్మ - అనే వేద పండితుడు వుండేవాడు. అతనికి లేక - లేక కలిగిన ఒకే ఒక ఆడబిడ్డ గుణవతి. అల్లారుముద్దగా పెంచుకున్న ఆ పిల్లని, తన శిష్య పరంపరలోని వాడే అయిన 'చంద్రు'డనే వానికిచ్చి పెండ్లి జరిపించాడు - దేవశర్మ. ఒకనాడీ మామా, జామాతలిద్దరూ కలిసి సమిధలనూ, దర్భలనూ తెచ్చుకునే నిమిత్తంగా అడవికి వెళ్లి, అక్కడ ఒక రాక్షసుని చేత హతమార్చబడ్డారు. బ్రాహ్మణులూ, ధర్మాత్ములూ నిత్య సూర్యోపాస్తిపరులూ అయిన వారి జీవిత విన్నాణానికి మెచ్చిన విష్ణుమూర్తి - శైవులుగాని, గాణాపత్యులుగాని, సౌర (సూర్య) ప్రతులు గాని, శాక్తేయులుగాని వీరందరూ కూడా వానచినుకులు వాగులై, వంకలై నదులై తుదకు సముద్రాన్నే చెందినట్టుగా - నన్నే పొందుతున్నారు. పుత్రభాత్రాది నామాలతో - దేవదత్తుని లాగా నేనే వివిధ నామా రూప క్రియాదులతో అయిదుగా విభజింపబడి వున్నాను. అందువలన, మరణించిన మామా అల్లుళ్లను మన వైకుంఠానికే తీసుకుని ర'మ్మని తన పార్షదులకు ఆజ్ఞాపించాడు. పార్షదులు ప్రభువాజ్ఞను పాటించారు. సూర్యతేజస్సమకాంతులతో ఆ ఇరువురి జీవాలూ వైకుంఠం చేరి, విష్ణు సారూప్యాన్ని పొంది - విష్ణు సాన్నిధ్యంలోనే మసలసాగాయి. ప్రథమోధ్యాయస్సమాప్తః (మొదటి అధ్యాయము సమాప్తము)

స్మరణలోనే ఆతుల అచంచంలో వున్న వసుతం దాకా మును

**ద్వితీయాధ్యాయము**

**గుణవతి కథ**

పితృభర్తృ మరణవార్తను విన్న గుణవతి ఎంతగానో క్రుంగిపోయినది. కాని, పోయిన వారితో తను కూడా పోలేదు గనుకా, మరణం ఆసన్నమయ్యేదాకా మనుగడ తప్పదు గనుకా - వేరొక దిక్కులేని ఆ యువతి ఇంట్లో వున్న వస్తు సంచయాన్నంతటినీ విక్రయించి తండ్రికీ - భర్తకూ ఉత్తమగతులకై ఆచరించవలసిన కర్మలను ఆచరించింది. శేషజీవితాన్ని శేషశాయి స్మరణలోనే గడుపుతూ, దేహ పోషణార్థం కూలిపని చేసుకుంటూ, ఆధ్యాత్మిక చింతనతో, హరిభక్తినీ - సత్యాన్నీ శాంతాన్నీ,

జితేంద్రియత్వాన్ని పాటిస్తూ వుండేది. పరమ సదాచారుపరులైన వారింట పుట్టి పెరిగింది కావడం వలన బాల్యం నుండి అలవడిన కార్తీక వ్రతాన్నీ - ఏకాదశీ వ్రతాన్ని మాత్రం ప్రతి ఏటా విడువకుండా ఆచరించేది. కృష్ణుడు చెబుతున్నాడు. సత్యా! పుణ్యగణ్యాలూ, భుక్తి ముక్తిదాయకాలూ, పుత్రపౌత్ర సంపత్ సౌభాగ్య సంధాయకాలూ అయిన ఆ రెండు వ్రతాలూ నాకు అత్యంత ప్రీతిపాత్రమైన వన్న సంగతి నీకు తెలుసుకదా! కార్తీకమాసంలో సూర్యుడు తులారాశిలో వుండగా నిత్యమూ ప్రాతఃస్నానం ఆచరించే వారి సమస్త పాపాలనూ నేనూ నశింపచేస్తాను. ఈ కార్తీకంలో స్నానాలూ దీపారాధనలూ జాగరణ తులసిపూజ చేసే వాళ్లు అంత్యంలో వైకుంఠవాసుడైన శ్రీ మహావిష్ణు స్వరూపులై భావిస్తారు. విష్ణ్వాలయంలో మార్జనం చేసి, సర్వతోభద్రం - శంఖం - పద్మం మొదలయిన ముగ్గులను పెట్టి, పూజా పునస్కారాలను చేసే వారు జీవన్ముక్తులౌతారు. ఉపర్యుక్త ప్రకారంగా కార్తీక మాసంలో నెలరోజులలోనూ, కనీసం మూడు రోజులయినా ఆచరించిన వారు - దేవతలను కూడా నమస్కరించదగిన వాళ్లవుతున్నారు. ఇక పుట్టింది లగాయితు జీవితాంతమూ చేసే వారి పుణ్య వైభవాన్ని చెప్పడం ఎవరి వల్లా కాదు. అదే విధంగా - ఆనాటి గుణవతి, విష్ణుప్రియంకరాలయి ఏకాదశీ కార్తీక వ్రతాలను

మాత్రం వదలకుండా కడునిష్ఠతో ఆచరిస్తూ కాలం వెళ్ల దీసి - కొన్నాళ్ల తరువాత వయోభారం వల్ల శుష్కించి, జ్వరపడింది. అయినప్పటికీ కూడా - కార్తీక స్నానం మానకూడదనే పట్టుదలతో నదికి వెళ్లి - ఆ చలిలో కూడా నడుములోతు నీళ్లకు చేరి స్నానమాడే ప్రయత్నం చేస్తూ వుంది. అంతలోనే ఆకాశం నుంచి శంఖ చక్ర గదా పద్మాద్యాయుధాలు ధరించి విష్ణ్వాయులైన విష్ణుదూతలు గరుడతాకాయుతమైన విమానంలో వచ్చి గుణవతి నందులో చేర్చి దివ్యస్త్రీల చేత సేవలు చేయిస్తూ తమతో బాటుగా వైకుంఠానికి చేర్చారు. కార్తీక వ్రత పుణ్యఫలంగా పొగలేని అగ్నిశిఖలా ప్రకాశిస్తూ ఆమె హరి సాన్నిధ్యాన్ని పొందింది.

అనంతరం శ్రీ మహావిష్ణువునైన నేను దేవతల ప్రార్థన మీద దేవకి గర్భాన ఇలా కృష్ణుడిలా అవతరించాను. నాతో బాటే అనేకమంది వైకుంఠవాసులు కూడా యాదవులుగా జన్మించారు. పూర్వజన్మలలోని 'చంద్రుడు' ఈ జన్మలో అక్రూరుడయ్యాడు. అలనాటి దేవశర్మ సత్రాజిత్తుగా ప్రభవించాడు. బాల్యం నుంచే కార్తీకవ్రతం మీదా నా మీదా మాత్రమే మనసు లగ్నం చేసిన గుణవతే - నువ్వుగా - అంటే సత్రాజిత్ కుమార్తవైన సత్యభామగా ఇలా జన్మించావు. ఈ జన్మ వైభోగానికంతకూ కారణం పూర్వజన్మలోని కార్తీక వ్రతాచరణా పుణ్య లేశమే తప్ప ఇతరం కాదు. ఆ జన్మలో నా ముంగిట తులసి మొక్కను పాతిన పుణ్యానికి ఈ జన్మలో కల్పవృక్షం నీ వాకిట వెలసింది. ఆనాడు కార్తీక దీపారాధన చేసిన ఫలితంగా, ఈనాడు నీ ఇంటా-వంటా కూడా లక్ష్మీకళ స్థిరపడింది. అలనాడు నీ సమస్త వ్రతాచరణా పుణ్యాలనూ కూడా 'నారాయణాయేతి సమర్పయామి' అంటూ జగత్పతినైన నాకే ధారబోసిన దానికి ప్రతిఫలంగా ఇప్పుడు నా భార్యవయ్యావు. పూర్వజన్మలో జీవితాంతం వరకూ కార్తీక వ్రతాన్ని విడువలని భక్తికి ప్రతిగా సృష్టి వున్నంత వరకూ నీకు నా ఎడబాటు లేని ప్రేమను అనుభవిస్తున్నావు. సాత్రాజితీ! నువ్వే కాదు. నీ మాదిరిగా ఎవరయితే కార్తీక వ్రతానుష్ఠాననిష్ఠులూ నా భక్తగరిష్ఠులూ అయి వుంటారో వారందరూ కూడా నాకు ఇష్టులై సర్వకాల సర్వావస్థలలోనూ కూడా తత్కారణాలరీత్యా, నావారుగా, నా సాన్నిధ్యంలోనే వుంటూనే వుంటారు. రాగవతీ! ఒక్క రహస్యం చెబుతాను విను - తపోదాన యజ్ఞాదికాలను ఎన్నిటిని నిర్వర్తించిన వారైనా సరే కార్తీక వ్రతాచణా పరులకు లభించే పుణ్యంలో పదహారోవంతు పుణ్యం కూడా పొందలేరని గుర్తుంచుకో. ఉపరివిధంగా - శ్రీకృష్ణప్రోక్తమైన తన పూర్వజన్మ గాథనూ కార్తీక వ్రత పుణ్యఫలాలనూ విని పులకితాంగియైన ఆ పూబోడి తన ప్రియపతియైన విశ్వంభరుడికి వినయ విధేయతలతో ప్రణమిల్లింది.

**పదునారవ (బహుళ పాడ్యమి)**

**నాటి పారాయణము సమాప్తము**

# కాళ్ళు ఇలా ఉంటే కొవ్వు ఎక్కువగా ఉన్నట్లేనట



ట్రీట్‌మెంట్ చేయని హై కొలెస్ట్రాల్ మీ ధమనులలో ఫలకం ఏర్పడేందుకు దారితీస్తుంది. ప్లేక్ కొలెస్ట్రాల్, ఇతర కొవ్వు పదార్థాల నుండి తయారవుతుంది. మీ ధమనులలో ఏర్పడటం వల్ల వాటిని ఇరుకుగా మారుస్తాయి. సంకోచించిన రక్తనాళాలు మీ శరీర భాగాలకు మృదువైన రక్త ప్రవహానికి అంతరాయం కలిగిస్తాయి. ఇది మొదటి గుర్తించినట్లుగా తెలుస్తుంది.

**కాళ్ళలో నొప్పి, తిమ్మిర్లు..** కాళ్ళ నొప్పులు, తిమ్మిర్లు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి మొదటి లక్షణం. ఇవి ఆకస్మిక అసంకల్పిత కండరాల సంకోచం, మూర్ఛ కదలికల కారణంగా వస్తాయి. ఇది చాలా ఇబ్బందిగా, బాధాకరంగా ఉండే కండరాలను బిగించినట్లు అనిపించొచ్చు. కాలు కండరాలలో నొప్పి, అసౌకర్యంగా ఉంటుంది. మీరు యాక్టివ్‌గా ఉన్నప్పుడు మీరు విశ్రాంతి తీసుకున్నప్పుడు ఆగిపోతుంది. ఇది సాధారణంగా రక్త ప్రవాహ సమస్యల వల్ల వస్తుంది. ఇది ఫలకం అడ్డుపడ్డ ధమనుల వల్ల సంభవించొచ్చు.

**పనిచేసినప్పుడు నొప్పి..** కాళ్ళలో నొప్పి, అసౌకర్యం అనేక కారణాల వల్ల ఎక్కువ అవుతుంది. ఏదేమైనప్పటికీ, కాలి నొప్పి ప్రతిసారి PAD కి సంబంధించినదిగా గుర్తించబడుతుంది. ఇది ఎక్కువ అవుతుంది. విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుంది. మీరు మళ్ళీ ఏదైనా పనిచేసినప్పుడు వస్తుంది. అప్పడప్పుడు క్లాడికేషన్ మీ కాళ్ళలో తిమ్మిరి, బలహీనంగా, బరువు, అలసిపోయినట్లుగా చేస్తాయి. ఈ నొప్పి మీ తొడలు, పిరుదుల్లో కూడా వస్తుంది. నొప్పి శారీరక పనుల్లో పాల్గొనే మీ సామర్థ్యాన్ని పరిమితం చేసేంత తీవ్రంగా ఉంటుంది.

**పాదాలపై చర్మం మారడం..** కాళ్ళ నొప్పులు, తిమ్మిరి కాకుండా, PAD విశ్రాంతి తీసుకునేటప్పుడు మీ పాదాలు, కాలి వేళ్ళలో మంట, నొప్పికి దారి తీస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లాట్‌గా పడుకున్నప్పుడు ఇతర లక్షణాలు మీ పాదాలపై చర్మం చల్లగా మారడం, ఎరుపు రంగులోకి మారడం, మీ చర్మం ఇతర రంగు మార్పులు, ఇన్ఫెక్షన్లు, పాదాల పుండ్లు వస్తాయి. తగ్గవు.

**ఏ టెస్ట్..** అన్ని టెల్, టేల్ లక్షణాలను తెలుసుకోవడం చాలా ముఖ్యమైనప్పటికీ, హై కొలెస్ట్రాల్ PAD కూడా ఎప్పుడూ గుర్తించిన లక్షణాలు ఉండొచ్చు. ఈ సైలెంట్ సింప్టమ్ కారణంగా, మీ కొలెస్ట్రాల్ స్థాయిలను గుర్తించేందుకు ఉత్తమ మార్గం బ్లడ్ టెస్ట్. పరీక్ష కోసం, మీ డాక్టర్ మీ చేతి నుండి రక్తం తీసుకుని టెస్ట్ చేస్తారు.

బ్లడ్ టెస్ట్ రిజల్ట్.. హై కొలెస్ట్రాల్‌ని చూపుతున్నట్లైతే మీ ఆహారం నుండి సంతృప్త కొవ్వును తగ్గించడం, స్టాటిన్స్ అనే మెడిసిన్ తీసుకోవడం వంటి అవసరమైన చర్యల కోసం మీ డాక్టర్‌ని కలిసి మాట్లాడండి.

# మైక్రోవేవ్‌లో కొన్ని ఆహారాలను వేడి చేయడం వల్ల విషంగా అవకాశం ఉంది



మైక్రోవేవ్ ఓవెన్ అనేది వంటగది ఉపకరణం, ఇది 1940 లలో ప్రమాదవశాత్తు కనుగొనబడింది. ఈ రోజుల్లో, ఈ మైక్రోవేవ్ ఓవెన్ ప్రతి ఇంటిలో అత్యంత ముఖ్యమైన వంటగది ఉపకరణాలలో ఒకటి. ఈ మైక్రోవేవ్ కొన్ని ఆహారాలను సులభంగా వండడానికి మరియు వండిన ఆహారాన్ని త్వరగా వేడి చేయడానికి సహాయపడుతుంది, అయితే అన్ని ఆహార పదార్థాలను మైక్రోవేవ్ ఓవెన్‌లో వేడి చేయడం సాధ్యం కాదు. ఏ కారణం చేతనైనా కొన్ని ఆహార పదార్థాలను ఓవెన్‌లో వేడి చేయకూడదు.

తెలుగు బోల్డ్ స్కై ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉండటానికి మైక్రోవేవ్‌లో వేడి చేయకూడని కొన్ని ఆహారాలను జాబితా చేసింది. ఆ వండిన ఆహార పదార్థాలను ఓవెన్‌లో వేడిచేసినప్పుడు అది ఆరోగ్యానికి హాని కలిగించే విషంగా మారే అవకాశం ఉంది.

ఉడికించిన గుడ్లు మీరు మైక్రోవేవ్‌లో గట్టిగా ఉడికించిన గుడ్డును వేడి చేసినప్పుడు, నీటి అణువులు ఆవిరిని ఏర్పరుస్తాయి మరియు ఒత్తిడి ఏర్పడుతుంది. గుడ్లు సన్నని పొర మరియు షెల్ కలిగి ఉన్నందున, అవి ఎక్కువ ఒత్తిడిని తట్టుకోలేవు. గట్టిగా ఉడికించిన గుడ్డును ఓవెన్‌లో వేడి చేసినప్పుడు, అధిక ఒత్తిడి కారణంగా, గుడ్డు ఓవెన్‌లో పేలవచ్చు. కాబట్టి ఎప్పుడూ ఈ తప్పు చేయకండి.

క్యారెట్లు క్యారెట్‌లను మైక్రోవేవ్‌లో ఉడికించి మళ్లీ వేడిచేసినప్పటికీ, వాటిని పొట్టు తీయకుండా ఓవెన్‌లో ఉడికించడం కొంచెం ప్రమాదకరమే. ముఖ్యంగా క్యారెట్లను సరిగ్గా కడగకపోతే మరియు ధూళి యొక్క అవశేషాలు ఉంటే, మట్టిలోని ఖనిజాలు ఓవెన్లో స్పార్క్‌ను కలిగిస్తాయి. మైక్రోవేవ్ ఓవెన్‌లో నిరంతర స్పార్కింగ్ ఓవెన్‌కు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.

నీరు మైక్రోవేవ్‌లో నీటిని వేడి చేయడం బహుశా సులభమైన మార్గం. కానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో వేడిచేసిన నీటి వల్ల చాలా కాలిన గాయాలు సంభవిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ దృగ్విషయం ముఖ్యంగా పిల్లలచే నిర్వహించబడినప్పుడు సంభవిస్తుందని చెప్పబడింది. మైక్రోవేవ్ ఓవెన్‌లోని విద్యుదయస్కాంత తరంగాలు నీటిని త్వరగా వేడెక్కుతాయి. ఇది నీటి అణువులను అస్థిరపరుస్తుంది మరియు కొన్నిసార్లు తీవ్రమైన మరిగే కారణంగా పేలుళ్లకు కూడా కారణమవుతుంది.

రెడ్ చిల్లీ ఎర్ర మిరపకాయలు చాలా కారంగా ఉంటాయి. వీటిలో క్యాప్సైసిన్ అధికంగా ఉంటుంది మరియు చాలా మంటలు కూడా ఉంటాయి. మిరపకాయలోని క్యాప్సైసిన్ మైక్రోవేవ్ ఓవెన్‌లో విద్యుదయస్కాంత తరంగాలకు గురైనప్పుడు, అది ఎక్కువ పొగను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది మరియు మంటలు వ్యాపించే అవకాశం ఉంది. అందువలన మైక్రోవేవ్ నుండి వచ్చే అగ్ని మరియు పొగ చర్మం చికాకు మరియు చికాకు కలిగించవచ్చు.

చికెన్ చాలా ప్రజాదరణ పొందిన మాంసం. ఇది సాల్మొనెల్లాను సులభంగా వ్యాప్తి చేస్తుంది. ముఖ్యంగా సరిగ్గా ఉడికించకపోతే త్వరగా వ్యాపిస్తుంది. మైక్రోవేవ్‌లో చికెన్‌ను ఉడికించినప్పుడు, చికెన్‌ను సమానంగా మరియు పూర్తిగా ఉడికించే అవకాశాలు చాలా తక్కువ. ఇది బ్యాక్టీరియా కలుషితమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఇది ఇతర మాంసాలకు కూడా వర్తిస్తుంది. కాబట్టి మాంసాన్ని వండడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే, దానిని నేరుగా నిప్పు మీద కాల్చడం లేదా పాన్‌లో నేరుగా వేడి మీద ఉడికించడం.

టమోటాలు మరియు టమోటా సాస్ గట్టిగా ఉడికించిన గుడ్లు లాగా, టమోటాలు మైక్రోవేవ్‌లో ఎక్కువసేపు ఉంచితే పగుళ్లు ఏర్పడతాయి. పచ్చి టొమాటోల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల, అది ఒత్తిడిని పెంచి, టొమాటోలు పగిలిపోయి మైక్రోవేవ్‌ను నాశనం చేస్తాయి. కాబట్టి మైక్రోవేవ్ ఓవెన్‌లో టమోటాలు ఉడికించవద్దు.

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..?



మనలో చాలా మందికి ఉండే సమస్యలో థైరాయిడ్ ఒకటి. ఈ సమస్యతో చాలా మంది బాధపడుతూ ఉంటారు. థైరాయిడ్ గ్రంధి మెడలో కనిపిస్తుంది. ఇది శరీరం యొక్క అనేక కార్యకలాపాలను నియంత్రించడానికి పనిచేస్తుంది. థైరాయిడ్ ట్రియోడోథైరోనిన్( టీ3) , థైరాక్సిన్(టీ4) హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ హార్మోన్లు అనేక శరీర విధులకు అవసరం. టీ3, టీ4 హార్మోన్లు జీర్ణక్రియ, శ్వాసక్రియ, కండరాలు మరియు గుండెకు సంబంధించిన అనేక కార్యకలాపాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. థైరాయిడ్ వ్యాధిలో రెండు రకాలు ఉన్నాయి. మొదటిది హైపర్ థైరాయిడిజం, రెండవది హైపోథైరాయిడిజం. థైరాయిడ్ కారణంగా, బరువు తగ్గడం లేదా బరువు పెరగడం జరుగుతుంది.

థైరాయిడ్ లక్షణాలలో బరువు పెరగడం, బరువు తగ్గడం, హృదయ స్పందనలో తేడా, గొంతులో వాపు లేదా భారం, జుట్టు రాలడం వంటివి ఉంటాయి. థైరాయిడ్ నియంత్రణ కోసం ఆహారంలో ఏయే మార్పులు చేర్చుకోవాలో తెలుసుకుందాం.

జామకాయ గూస్బెర్రీ విటమిన్ సి యొక్క అద్భుతమైన మూలం. జామకాయను తీసుకోవడం థైరాయిడ్‌లో ప్రయోజనకరంగా నిపుణులు చెప్తున్నారు. ఇందులోని పోషకాలు థైరాయిడ్ గ్రంధిని క్రమబద్ధీకరించడంలో సహాయపడతాయి.

జొన్నలలో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు , ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి . అయోడిన్, ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి పేరు పప్పు ప్రయోజనకరంగా ఉంటుంది. అయోడిన్ లోపం హైపో థైరాయిడిజమ్‌కు కారణం, అయితే థైరాయిడ్ రోగులకు ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం ప్రయోజనకరంగా నిపుణులు అంటున్నారు.

థైరాయిడ్ రోగులకు కొబ్బరికాయ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొబ్బరిలో జీవక్రియను పెంచే మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్ మరియు మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. కొబ్బరిని తీసుకుంటే థైరాయిడ్ సమస్య నయమవుతుంది.

గుమ్మడి గింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. జింక్ విటమిన్లు, ఖనిజాలను గ్రహించడంలో సహాయపడుతుంది. జింక్ థైరాయిడ్ హార్మోన్లను సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది. గుమ్మడికాయ తీసుకోవడం ద్వారా థైరాయిడ్ నియంత్రణ సాధ్యమవుతుంది.

డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. డ్రై ఫ్రూట్స్‌లో ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీకు థైరాయిడ్ ఉన్నట్లయితే, మీ ఆహారంలో పరిమిత మొత్తంలో డ్రై ఫ్రూట్స్ చేర్చుకోవడం మంచిది. ఎక్కువ మొత్తంలో డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల థైరాయిడ్‌కు హాని కలిగించే కొవ్వులు పెరుగుతాయి.

# జలుబు చేసిందని ఆవిరి పడుతున్నారా



శీతాకాలం స్టార్ట్ అయిపోయింది. పొద్దు పొద్దునే చలి వణిస్తూ హాయ్ చెబుతోంది. మారుతున్న వాతావరణం, ఉష్ణోగ్రతలలో తగ్గుదల కారణంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ సీజన్ లో జలుబు, దగ్గు, జ్వరం చాలా కామన్ అయిపోయాయి. ఈ సమస్యలను నివారించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం మాత్రమే ఉత్తమ మార్గం. అయితే.. ముక్కు కారటం, దగ్గుతో బాధపడుతుంటే ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటిస్తే మంచి ప్రయోజనాన్ని పొందవచ్చు. వంట గదిలో ఉండే వస్తువుల సహాయంతో డాక్టర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వ్యాధి ని నివారించుకోవచ్చు. జలుబు చేసిన సమయంలో అందరూ సూచించే ఒకే ఒక పద్ధతి ఆవిరి పట్టడం. దీనిని వైద్యులు కూడా సిఫార్సు చేశారు. వేగవంతమైన, సత్వర ఉపశమనం, సమర్థవంతమైన ఫలితాలను పొందడానికి ఆవిరి చాలా చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఆవిరి పట్టడంలోనూ కొన్ని చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలను యాడ్ చేసుకుంటే అదనపు బెనెఫిట్స్ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అందు కోసం సరికొత్త ఆవిర పద్ధతిని పరిచయం చేస్తున్నారు.

ఒక టీ స్పూన్ యాలకులు, 10 నుంచి 15 తులసి ఆకులు, చిటికెడు పసుపు, 4 నుంచి 5 పుదీనా ఆకులను వేడి నీటిలో వేసి 5 నిమిషాల పాటు పాత్రను మూతతో కప్పి ఉంచాలి. తర్వాత ఒక పెద్ద, మందపాటి టవల్ను తీసుకుని తలపై ఉంచాలి. వేడినీటితో ఉన్న పాత్రను టేబుల్‌పై ఉంచాలి. మీ ముఖాన్ని పాత్ర పైన ఉంచాలి. ముఖాన్ని, పాత్రను టవల్‌తో పూర్తిగా కప్పాలి. లోపలి గాలి బయటకు వెళ్లకుండా, బయటి గాలి లోపలికి రాకుండా కప్పుకోవాలి. అయితే ముఖానికి, పాత్రకు మధ్య తగినంత దూరం ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే వేడి నీటి నుంచి వచ్చే వేడి ముఖానికి హాని కలిగించవచ్చు. ఇలా 45-60 సెకన్లకు ఒకసారి చేస్తూ ఆవిరి పట్టాలి.

దీర్ఘంగా ఆవిరి పట్టడం ద్వారా ముక్కు ద్వారాల్లో పేరుకున్న శ్లేష్మం ఆవిరవుతుంది. శ్వాసనాళాల్లో చేరుకున్న కఫం తేలికవుతుంది. తద్వారా ఈజీగా శ్వాస తీసుకునే అవకాశం కలుగుతుంది. ఊపిరితిత్తులకు రిలీఫ్ కలుగుతుంది. జలుబు, దగ్గును నయం చేస్తుంది. సైనస్‌ను నుంచి మీకు విముక్తి కలిగిస్తుంది. అంతే కాకుండా తేలికైన అనుభూతిని కలిగిస్తుంది.

# చలికాలంలో వేడి నీటి స్నానమా..



చలికాలం వచ్చేసింది. గాలులు గజగజ వణిస్తున్నాయి. ఉదయం పది గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. చలి పులి నుంచి తప్పించుకోవడానికి హీటర్లు, చలి మంటలు వంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నారు. ఇక చలికాలంలో చన్నీటి స్నానమా అనే వారు లేకపోలేదు. ఇందుకు బదులుగా వేడి నీటి స్నానానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల శారీరక శుభ్రతతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్న విషయం అందిరికీ తెలిసిందే. అయితే.. వేడి నీటి స్నానం చేస్తే చలికాలంలో కొన్ని నష్టాలు, కొన్ని ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

ముఖంపై వేడి నీళ్లను పోసుకోవడం వల్ల చర్మ కణాలకు హాని కలుగుతుంది. ఎందుకంటే ముఖం పై ఉండే చర్మం శరీరం కంటే సున్నితంగా ఉంటుంది. గోరువెచ్చని నీళ్లతో ముఖం కడుక్కోవడం వల్ల రిలాక్స్‌గా అనిపించవచ్చు. కానీ ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల చర్మానికి అనేక సమస్యలు వస్తాయి. వేడి నీరు ముఖాన్ని పొడిగా మారుస్తుంది. అందుకే ముఖంపై వేడి నీటిని ఉపయోగించకపోవడం ఉత్తమం.

శరీరంలో అత్యంత సున్నితమైన చర్మం ముఖంపై ఉంటుంది. చర్మం కింద రక్త నాళాలు, రంధ్రాలు ఉంటాయి. దీంతో వేడి నీటిని ఉపయోగించడం వల్ల చర్మ కణాలకు నష్టం కలుగుతుంది. అంతే కాకుండా ఇది చర్మంపై చికాకు కలిగిస్తుంది. మొటిమల సమస్యకు కారణమవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ముఖాన్ని వేడి నీటితో కడగడం వల్ల చర్మంలో సహజసిద్ధమైన నూనెలు తొలగిపోతాయి. తద్వారా చర్మం పొడిగా మారి పగుళ్లు ఏర్పడతాయి. గోరువెచ్చని నీటితో రిలాక్స్‌గా అనిపించినా ఇది చర్మానికి చాలా నష్టాలను కలిగిస్తుంది. ముఖాన్ని వేడి నీటితో కడుక్కోవడం వల్ల చర్మానికి అనేక సమస్యలు వస్తాయి. వేడి నీటిని ఉపయోగించడం వల్ల కొల్లాజెన్ తగ్గుతుంది. దీని వల్ల చర్మం దెబ్బతింటుంది. ఆరోగ్యకరంగా ఉండటానికి తేలికపాటి ఉష్ణోగ్రత ఉన్న నీటిని ఉపయోగించాలి.

## మీ పిల్లల చర్మం పొడిబారిపోతోందా? మరేం దిగులు పడకండి



చలికాలంలో పొడి చర్మం అనేది సహజం. ఈ సీజన్‌లో ఎక్కువ నీరు తాగలేకపోవడం వల్ల కూడా పొడి చర్మం సమస్య వస్తుంది. డీహైడ్రేట్ అయినప్పుడు చర్మం పొడిబారడం సర్వసాధారణం. అదే సమయంలో, పిల్లలలోనూ పొడి చర్మం సమస్య తీవ్రంగా ఉంటుంది. పిల్లలలో డ్రై స్కిన్ సమస్యను అధిగమించడానికి హోం రెమెడీస్ ను పాటించవచ్చు. ఈ చిట్కాలు అద్భుతంగా పని చేస్తాయి.

సున్నితమైన చర్మాన్ని ప్రభావితం చేస్తుంది.

పిల్లల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. అకస్మాత్తుగా వాతావరణం మారడం, హీటర్ లేదా ఏసీ ఎక్కువగా వాడటం, బిగుతుగా ఉన్న దుస్తులు ధరించడం లేదా నీటి కొరత కారణంగా డీహైడ్రేషన్‌కు గురికావడం వల్ల పిల్లల చర్మం పొడిబారుతుంది. పొడి చర్మం కారణంగా, అలెర్జీలు, చర్మం పొలుసులుగా మారడం, పెదవులు పగిలిపోవడం లేదా దురద వంటి సమస్యలు తలెత్తుతాయి.

పొడి చర్మాన్ని ఎలా నివారించాలి..

1. పొడి చర్మం నుండి మీ బిడ్డను రక్షించే చర్యల్లో భాగంగా ముందుగా వారు డీహైడ్రేట్ అవ్వకుండా చూసుకోవాలి. శరీరానికి అవసరమైన మొత్తంలో నీటిని తాపాలి. లేదంటే.. శిశువు చర్మం పొడిబారుతుంది.

2. పిల్లల్లో పొడిబారిన చర్మం పోవాలంటే.. నూనెతో మసాజ్ చేయాలి. ఇది అద్భుతంగా పని చేస్తుంది.

3. మారుతున్న సీజన్లలో పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వేసవి లేదా శీతాకాలం ఏదైనా సరే.. హఠాత్తుగా మారుతున్న వాతావరణం పిల్లలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అందుకే వారిని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.

4. మీ పిల్లలకు గోరువెచ్చని నీటితో మాత్రమే స్నానం చేయించాలి. అలాగే పిల్లలకు తాగడానికి గోరువెచ్చని నీరు ఇవ్వాలి. ఈ కారణంగా, పిల్లల శరీరంలో నీరు నిల్వ ఉంటుంది. చర్మం తేమగా ఉంటుంది.

## మీరు ప్లాస్టిక్ బాటిళ్లలో వాటర్ తాగుతున్నారా..? ప్రమాదమే



ప్రయాణానికి వెళ్లే ముందు సీసాలో నీళ్లు నింపుకునే అలవాటు ప్రజల్లో తగ్గిపోయింది. దాహం వేసినప్పుడల్లా కొనుక్కుని తాగుతారు. అయితే మనం జాగ్రత్తగా ఉండాల్సిన విషయం ఏమిటంటే, ప్లాస్టిక్ బాటిల్ వాటర్ తాగడం వల్ల మైక్రోప్లాస్టిక్స్ మన శరీరంలో కరిగిపోతున్నాయి. బాటిల్ వాటర్ వేడితో తాకినట్లయితే అది చాలా నష్టాన్ని కలిగిస్తుంది. ఉదాహరణకు కారులో, వ్యాయామశాలలో లేదా బహిరంగ ఆటల సమయంలో సూర్యరశ్మికి గురైన నీరు ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ప్లాస్టిక్ సీసాలు సూర్యరశ్మికి లేదా వేడికి గురైనప్పుడు అవి మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తాయి. అటువంటి పరిస్థితిలో మనం ఈ నీటిని తాగినప్పుడు ఇది శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను కాపాడే ఎండోక్రైన్ వ్యవస్థను బాగా ప్రభావితం చేస్తుంది.

ఇలాంటి నీటిని ఎక్కువ సేపు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది హార్మోన్ల అసమతుల్యత, యుక్తవయస్సు ప్రారంభంలో వంటి సమస్యలకు దారి తీస్తుంది. ఇది మన కాలేయాన్ని దెబ్బతీస్తుంది. అలాగే వంధ్యత్వానికి కూడా కారణమవుతుంది.

ప్లాస్టిక్ సీసాలు ఎక్కువ కాలం నాశనం చేయబడవు. ఒక లీటర్ వాటర్ బాటిల్ తయారీలో 1.6 లీటర్ల నీరు వృథా అవుతుంది. మైక్రో ప్లాస్టిక్‌లు చాలా సూక్ష్మమైన కణాలు ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని తాగడం ద్వారా అవి మానవ అలిమెంటరీ కెనాల్ ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటాయి. ఇలా ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని తాగడం ఆరోగ్యానికి అంతా మంచిది కాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పుడున్న రోజుల్లో ప్రతి ఒక్కరు వాటర్ బాటిళ్లలోనే నీటిని తాగుతున్నారు. దీని వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# గర్భిణీలు, బాలింతలకు ఇంటికే పౌష్టికాహారం



పాడేరు, (విశాఖ సమాచారమ్): అంగన్వాడి కేంద్రాలకు రాలేకపోయిన గర్భిణీలు, బాలింతలకు వారి ఇంటికే పౌష్టికాహారం పంపించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని ఐసిడిఎస్ అధికారులు, మహిళా పోలిస్ లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయాలలో మహిళా పోలీస్ పాత్ర చాలా ముఖ్యమైనదని, అంగన్వాడి సూపెర్వైజర్లు, ఆయాలు, హేల్పర్లకు సహకరించాలని సూచించారు. బరువు, ఎత్తు తక్కువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ఆరు నెలల నుండి 36 నెలల పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్త హీనత తో బాధ పడుతున్న వారిని, హై రిస్క్ గర్భినీలను గుర్తించి వారికి సరైన అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వారిని ట్రాక్ చేయాలని, వారి భర్తలతో మాట్లాడి పౌష్టికాహారం తీసుకోనేల చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో అధికంగా యువ మహిళా పోలీసులు ఉన్నందున గిరిజన గర్భిణీ, బాలింతల భాద్యతను వారు తీసుకోవాలని సూచించారు. ఇంట్లో వారికి సేవలు అందించే విధంగానే వారికి కూడా సేవలందించాలన్నారు. మాత, శిశు మరణాల నివారణలో మహిళా పోలిస్ పాత్ర కీలకమన్నారు. అదే విధంగా సచివాలయాలలో ఉన్న వాలంటీర్ల సహాయంతో ఇంటికి రేషన్ పంపించాలన్నారు. వారు అన్గాన్వాడికి రానంత మాత్రాన వారికి పౌష్టికాహారం అందకుండా పోరాదని, తద్వారా వారు రక్త హీనతకు గురి కారాదని హితబోద చేసారు. సచివాలయ సందర్శనలో మహిళా పోలీసులు గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలపై రికార్డులు తనిఖీ చేస్తానని ప్రతి ఒక్కరు అందుకు సంబంధించిన రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు.

ఎం.డి.యు. వాహనాల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు రేషన్ సరఫరా చేయాలని, ఈ మేరకు తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేసారు. అంగన్వాడి కేంద్రాలకు రాణి పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో, సర్పంచ్ తో మాటాడి వారిని రప్పించాలని, రాణి పిల్లలకు పాలు, గుడ్లు పంపించాలని ఆదేశించారు. తద్వారా వారి ఆరోగ్యం మెరుగుకు కృషి చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకోకపొతే మీ జాబ్ ఎందుకని కలెక్టర్ ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందికి రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తిఅయిందని, క్రమబద్ధీకరణ కూడా జరిగిందని, ఇప్పటికీ ఏమీ తెలీదని తప్పించుకోకుండా భాద్యతతో మెలగాలని హెచ్చరించారు. ప్రతి సుపెర్వైజర్ వీలైనన్ని అంగన్వాడి కేంద్రాలు సందర్శించాలని ఆదేశించారు. మహిళా పోలీసులు మారుమూల ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆదేశించారు.

ఐసిడిఎస్ పధక సంచాలకులు సూర్య లక్ష్మి మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా కలెక్టర్ చొరవతో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం ఇంటికే పంపించే ఏర్పాటు జరిగినందున, సుపెర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనంపై కూడా వారికి అవగాహన కల్పించాలని, తల్లులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్యలుంటే స్థానిక సిడిపిఓ దృష్టికి తీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కుటుంభ నియంత్రణను ప్రోత్సహించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని పిడి సూచించారు.

**ఐదుగు డీలర్లపై చర్యలు:-** సమస్యలపై ఆరా తీసిన కలెక్టర్ పలువురు సుపెర్వైజర్లు, సిడిపిఓలు అందజేసిన వివరాల మేరకు ఆయా కేంద్రాలకు రేషన్ సరుకులు సకాలంలో అందించకపోవటం, బయోమెట్రిక్ తీసుకొని సరుకులు సరఫరా చేయకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్త పరుస్తూ సంబంధిత ఐదుగురు డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని పాడేరు, జికే వీధి, కొయ్యూరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపెర్వైజర్లు, ఆయా మండలాల మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ జిల్లా సమావేశం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక రింగ్ రోడ్ లో గల పెంటకోట కన్వెంషన్ హాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

వారిని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీనాథ్ శ్రీను, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పట్టా సుదర్శన్, చైర్మన్ యాద నాగేశ్వరరావు , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల్లా రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి ఎస్ కుమార్,తదితరులు పాల్గొన్నారు. కోలాటాలు, స్వాతంత్ర్య అమర వీరుల వేషాలు తో ఏమ్.వి.ఆర్ ,ఆయన కుమారుడు సతీష్ ను ఘనంగా ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా ముత్యాల సతీష్ మాట్లాడుతూ ఇంతటి ఘనమైన కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించి మీ కార్యక్రమం లో పాలుపంచుకునే అవకాశం ఇచ్చిన నందుకు వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు అన్నారు.

# ఎమ్మెల్యే బాబూరావుకు నిరసన సెగ



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పెద్ద తీనార్ల పంచాయతీ దొండవాక గ్రామం లో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే గొల్ల బాబురావుకి ఎదురు దెబ్బ మత్స్యకార గ్రామాల్లో HETERO కంపెనీ పైప్లైన్లు పూర్తిగా తొలగించాలని 342 రోజులుగా మహా శాంతియుత ధర్నా చేయడం జరుగుతుంది. కానీ స్టార్టింగ్ లో పైపులైన్ తొలగిస్తానని మాటిచ్చి, ఇప్పటివరకు కనబడకుండా ఇప్పుడు వచ్చి దొండవాక గ్రామంలో గడపగడప అంటూ తిరుగుతున్నటువంటి ఎమ్మెల్యే గారిని సమస్య పరిష్కారం చేయలేదని వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే గొల్ల బాబురావు గారిని అడ్డుకొని ఎమ్మెల్యే గో బ్యాక్ ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ ఎమ్మెల్యే డౌన్ డౌన్ ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలు చేస్తూ అక్కడ ఉన్నటువంటి జనసేన పార్టీ యువత గ్రామములో ఉన్నటువంటి మత్స్యకారులు, ఎమ్మెల్యేను అడ్డగించడం జరిగింది. మళ్లీ ఈ గ్రామాల్లో మీరు రావాలంటే సమస్య పరిష్కారం చేసే వరకు రాకూడదని జనసేన పార్టీ తరపున మత్స్యకారుల తరపున అక్కడ ఉన్నటువంటి యువత ఎదుర్కొని తరిమి తరిమి నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను పట్టించుకోలేని వారికి ఈ విధమైన వ్యతిరేకత ఉంటుందని ఈ సందర్భంగా మత్స్యకారులు జనసేన పార్టీ యువత తెలియజేశారు.

# ఎమ్మెల్సీగా మాధవ్‌ను మళ్లీ గెలిపిస్తాం



పాడేరు, (విశాఖ సమాచారమ్): పట్టభద్రుల నియోజకవర్గం ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ గారే అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు, తండ్రి పీవీ చరపతిరావు ఎమ్మెల్సీగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు ఉత్తరాంధ్ర సమస్యలను మూడు జిల్లాలు తెలిసిన వ్యక్తులుగా అపారమైన అనుభవం ఉంది అనేక సమస్యలు అసెంబ్లీలో తీసుకుని వెళ్లి కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశారు గతలో కమ్యూనిస్టులు ఎమ్మెల్సీ చేసినప్పుడు కూడా ఎటువంటి అభివృద్ధిలో పాలుపంచుకోలేదు కేవలం బిజెపి మాత్రమే ఉత్తరాంధ్ర సమస్యల మీద పనిచేస్తుంది ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున దూర దృష్టితో పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ నియోజకవర్గం లో పట్టాభద్రుల్లో నియోజవర్గంలో బిజెపి విజయం ఖాయం నవంబర్ ఏడో తారీఖు చివరి తేదీగా ఐదు గంటల్లోపు ఓటు నమోదు పత్రాలను మండల ఆఫీసులో నమోదు అధికారి దగ్గర దరఖాస్తు చేసుకోన్న పట్టాదారులదరికి ధన్యవాదాలు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు తెలపడం జరిగింది.

# వెన్నెల గ్రామంలో పాఠశాల భవనానికి శంకుస్థాపన



పాడేరు, (విశాఖ సమాచారమ్): జి. మాడుగుల మండలం వెన్నెల గ్రామంలో పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.25 లక్షలతో పాఠశాల భవనం, టాయిలెట్ బ్లాక్ తదితర పాఠశాల అవసరానికి సంబంధించినటువంటి భవనాల నిర్మాణానికి ఈరోజు శాసనసభ్యులు శంకుస్థాపన చేయడంపై వెన్నెల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అడుగడుగునా గ్రామస్తులు శాసన సభ్యులకు సాదర స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి కొట్టకుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు రేకుల షెడ్ లో పాఠశాల నిర్వహించడాన్ని గమనించి అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులతో ఈ సమస్యపై చర్చించి వెంటనే ఐటిడిఏ అధికారులకు నివేదించారు. మండల అధికారులతో పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చుకు సంబంధించినటువంటి ప్రతిపాదన సిద్ధం చేయించి అధికారులకు అందజేయడంతో వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. మరో 13 లక్షలు మిగతా అవసరాల కోసం అదనపు నిధులు మంజూరు చేయించి తాజాగా సోమవారం ఈ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు.

**విద్యకు అధిక ప్రాధాన్యం:** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తుందని లిభాగ్యలక్ష్మిలి పేర్కొన్నారు. విద్య మాత్రమే జీవితంలో సమూల మార్పులను తీసుకొస్తుందని గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలంగా విశ్వసిస్తారని ఆ నేపథ్యంలోనే నాడు నేడు ద్వారా ఆంధ్రప్రదేశ్ లో పేదల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని ఒక సంకల్పాన్ని తీసుకున్నారని భాగ్యలక్ష్మి చెప్పారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రతి గ్రామంలోని పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులను ఆయన పూర్తిగా అంచనా వేయగలిగారని అందుకే కార్పొరేట్ స్థాయి విద్యను అందించి పేదల బతుకులు మార్పులు తీసుకురావాలని ఉద్దేశంతోనే ఈ లినాడు నేడులి పథకాన్ని తీసుకొచ్చారని ఆమె స్పష్టం చేశారు. పాఠశాలకు భవనం లేక ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన వెంటనే ఉన్న తాధికారులకు నివేదించిన నిధులను విడుదల చేయించడం జరిగిందని త్వరలో ఈ భవనం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పిల్లలు చదువుకోవడానికి సకల సదుపాయాలు లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుమల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కె. కొండబాబు, ఎంపీటీసీ పి.మహాలక్ష్మి , పిఎసిఎస్ చైర్మన్ మత్స్య కొండం నాయుడు, యువజన ప్రెసిడెంట్ వై.రమణ బాబు, టి.వెంకటరమణ, ఎంపీటీసీ విజయలక్ష్మి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గాయత్రి, ఎంపీటీసీ దొర, సర్పంచ్ రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ టెన్నికోయిట్ పోటీలలో పాల్గొనే స్త్రీ ,పురుషుల జట్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 46వ జాతీయ స్త్రీ పురుషుల (సీనియర్) టెన్ని కోయిట్ పోటీలు హర్యానా రాష్ట్రం సోనీపట్ లో తేదీ 2022 నవంబర్ 10 వ తేదీ నుండి నవంబర్ 14 వ తేదీ వరకు జరుగుతాయని, ఆంధ్ర ప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జాతీయ టెన్నికోయిట్ సమైక్య సంయుక్త కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ పురుషుల టెన్నికోయిట్ జట్లకు శిక్షణ శిబిరం అనకాపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఫ్లడ్ లైట్స్ క్రీడామైదానంలో నిర్వహించడం జరిగిందని రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ పాఠశాలలో ఫ్లడ్ లైట్స్ తో కూడిన క్రీడా మైదానాలను ఏర్పాటు చేయలేదని అలాంటిది టెన్నికాయిట్ క్రీడాభివృద్ధికి ఈ క్రీడా క్రీడాకారుల నైపుణ్య అభివృద్ధి కొరకు ఈ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ అధ్యక్షులు వై డి రామారావు కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు.

క్రీడాకారులకు శిక్షకులుగా అంబేద్కర్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి రాజు వ్యవహరిస్తున్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున రాష్ట్ర జాతీయ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వివరాలను కేఎన్వి సత్యనారాయణ తెలియజేశారు. స్త్రీల విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన రెడ్డి మౌనిక, పీ రేణుక, ఎం ప్రవల్లిక, జి శ్రావణి, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జి.హేమాధురి, విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎస్ పల్లవి శ్వేతా మేనేజర్‌గా పశ్చిమగోదావరి కి చెందిన అలేఖ్య వ్యవహరిస్తుందని పురుషుల విభాగంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పిజె ఎండి రామారావు, వి వినయ్ కుమార్, ఎల్.త్రిమూర్తులు విశాఖపట్నం జిల్లాకు చెందిన బి పవన్ కుమార్, ఎన్ నితిన్, కే శివ ఎంపికయ్యారు. ఈ జట్టు మేనేజర్ గా కె రమేష్ తూర్పుగోదావరి జిల్లా పాల్గొంటారు. స్త్రీల జట్టు మేనేజర్ గా వే.అలేఖ్య పశ్చిమగోదావరి జిల్లా మరియు పురుషుల జట్టు మేనేజర్ గా కె రమేష్ పశ్చిమ గోదావరి జిల్లా పాల్గొంటారని వై డి రామారావు తెలియజేశారు.

# పింఛన్ల నిలుపుదలపై భారీ స్పందన



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. మండల అధికారులతో సోమవారం సాయంత్రం వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్ల నిలుపుదలపై స్పందన కార్యక్రమంలో పలు అర్జీలు అందుతున్నాయని ఆయన అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందాల్సిందేనని అన్నారు. సాంకేతిక కారణాలు చూపిస్తూ నిలుపుదల చేయరాదని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే గ్రామ, వార్డు సచివాలయ సమన్వయ అధికారితో సంప్రదించి తక్షణం పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత సంక్షేమ సహాయకులు బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. అవసరం మేరకు ఎం.పి.డి.ఓ పైన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ అందాలని స్పష్టం చేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇదే విషయంపై అనేక సార్లు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. పింఛను అందకుండా బాధ్యులు అయ్యే సంక్షేమ సహాయకుల జీతాల నుండి పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు.

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలను వెంటనే తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలను ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాలకొండ, సాలూరు పట్టణ గృహ నిర్మాణాల జాప్యం జరుగుతోందని, దానిపై సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, మునిసిపల్ కమీషనర్లు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలలో ఇప్పటి వరకు 25 శాతం మాత్రమే సాధించడం జరిగిందని, వచ్చే ఐదు నెలల్లో శత శాతం సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలు సాధించాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజ కుమార్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఐటీడీఏ పీఓ సమీక్ష




పాడేరు, (విశాఖ సమాచారమ్): అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. సోమవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో ప్రాజెక్టు రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. అమ్మ ఒడి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రైతు భరోసా, అటవీ హక్కు చట్టం అమలు, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాలు అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు అమలులో వైఫల్యాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డులు, రైస్ కార్డులలో ఉన్న లోపాలను సవరించి పథకాలు అందే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి కల్పించాలన్నారు. అటవీ హక్కులున్న లబ్ధిదారులకు 150 వందరోజులు పని రోజులు పని కల్పించాలన్నారు. లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ సక్రమంగా చేసి పథకాలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి ఎస్ ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, విద్యాశాఖాధికారి పి.రమేష్, పాడేరు, జి.మాడుగుల, ముంచింగ్పుట్టు తాహశీల్దారులు, పి ఎం యు అధికారులు పి. ఐ. ఓ సారా భోసల, ఎపి ఐ ఓ మల్లిఖార్జున, నేచర్, లిటెక్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో గుర్రపు స్వారీపై శిక్షణ ప్రారంభించిన డి.ఆర్.ఎమ్ అనూప్ కుమార్ సత్పతి

విశాఖపట్నం, (రైల్వే పీఆర్వో): వాల్తేర్ డివిజన్ కేంద్రమైన విశాఖపట్నం రైల్వే స్పోర్ట్స్ మైదానంలో గుర్రపు స్వారీ కోసం రెడీ చేశారు. విశాఖపట్నం రైల్వే ఫుట్‌బాల్ స్టేడియం సమీపంలోని నిర్దేశిత ఎన్‌క్లోజర్‌లో ఇప్పటికే గుర్రపు స్వారీ కోసం కోచింగ్ ప్రారంభించబడింది. గుర్రపు స్వారీ సౌకర్యాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేరు అధికారులు పర్యవేక్షిస్తారు. ఈ సదుపాయాన్ని డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం మాట్లాడుతూ, కనీసం ఇప్పటి వరకు ఏ రైల్వే డివిజన్ కూడా ఇంత గొప్ప గుర్రపు స్వారీ శిక్షణ ఏర్పాట్లు చేయలేదని తెలిపారు. రైల్వే అధికారులతో పాటు విశాఖ నగరానికి చెందిన వ్యక్తులు కూడా నిర్ణయించిన రుసుము చెల్లించి ఈ శిక్షణ పొందవచ్చని తెలిపారు.

"అపూర్వమైన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ పిలుపునిచ్చారు. ఇది పిల్లలు, యువతలో ఉత్తేజాన్నిస్తుందన్నారు. విశాఖపట్నంలోని వాతావరణం ఇప్పుడు గుర్రపు స్వారీకి అనుకూలంగా ఉందని, గుర్రపు స్వారీ శిక్షణ సమయం ఉదయం 6 నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణలో క్రీడా అధికారులు, వాలంటీర్లు మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో (ఇన్ఫ్రాస్ట్రక్చర్ ) ఏడి ఆర్‌ఎం సుధీర్ కుమార్ గుప్తా, (ఆపరేషన్స్) ఏడిఆర్ ఎం మనోజ్ కుమార్ సాహూ, స్పోర్ట్స్ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి .అవినాష్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదకర పరిస్థితుల్లో అండగా "ఆపద మిత్ర"




**విజయనగరం:** అనుకోని ఆపదలు తలెత్తేవేళ ప్రజలకు అండగా నిలిచేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆపద మిత్రను ఏర్పాటు చేస్తున్నారని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రకృతి విపత్తులు, వైపరీత్యాలు, ఇతర ప్రమాదాలు సంభించే సమయంలో, ఆపదమిత్రలు ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఆపద మిత్రలకు 12 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక యూత్ హాస్టల్‌లో సోమవారం జెడ్‌పి ఛైర్మన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆపద సమయాల్లో తగిన చర్యలను చేపట్టడమే కాకుండా, ప్రజల్లో ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ఆపదలో ఆదుకొనేవారిని భగవంతుని సమానంగా ప్రజలు భావిస్తారని అన్నారు. అరుదైన ఈ అవకాశాన్నిఆపదమిత్రలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు అండదండలు అందించాలని కోరారు. నిస్వార్థంగా, స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చిన మండలానికి ఆరుగురిని ఆపదమిత్రలుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం, జరిగిన తరువాత చేపట్టాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేసే పద్దతులు, సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించడం తదితర అంశాలను వీరికి వివరించడమే కాకుండా, ప్రాక్టికల్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి దూరదృష్టితో, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇప్పటికే రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందన్నారు. కరోనా లాంటి కష్టసమయంలో వలంటీర్లు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆపద మిత్రలు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని కోరారు.

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ కమిషనర్ ఎన్.కృష్ణమోహన్ మాట్లాడుతూ, విపత్తు వచ్చినవేళ మనల్ని మనం కాపాడుకోవడంతోపాటు, ప్రజలను రక్షించుకొనే విధానాలను ఈ ఆపదమిత్రల శిక్షణా కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, వివిధ అంశాలపై అవగాహన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాల ద్వారా, క్షేత్రస్థాయిలో కూడా వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అనంతరం వీరికి ఎంతో విలువైన సర్టిఫికేట్‌ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

జెడ్‌పి డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామ వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, హోమ్‌గార్డులు, నెహ్రూ యువకేంద్రం వలంటీర్లను ఆపదమిత్రలుగా ఎంపిక చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 200 మందిని ఆపదమిత్రలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తొలివిడతగా భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ, నెల్లిమర్ల, బాడంగి, బొబ్బిలి, తెర్లాం మండలాలనుంచి మొదటి బ్యాచ్, చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, కొత్తవలస, ఎస్.కోట, వేపాడ మండలాలనుంచి రెండోబ్యాచ్‌కు ఎంపిక చేశామని తెలిపారు. రెండు బ్యాచులకు కలిపి మొత్తం వందమందికి తొలివిడతగా ఈ రెసిడెన్సియల్ శిక్షణను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపకశాఖ, రెడ్‌క్రాస్, జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం తదితర 15 శాఖలకు చెందిన అధికారులు వీరికి శిక్షణ ఇస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, జామి ఎంపిపి రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

# రూ. కోటి పైగా వ్యయంతో గాజువాకలో డ్రైనేజీలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్ ) పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ నిధులు నుండి సుమారు కోటి ఇరవై ఆరు లక్షలు కేటాయించినట్లు ఆయన అన్నారు. వార్డు పరిధిలో గాంధీబొమ్మ కూడలి, సిద్దార్థ్ నగర్ రోడ్డు, శివాజీ నగర్, తిరుమలానగర్, లక్ష్మీపురం లో బిటి రోడ్లు కి, మరియు నాయి బ్రాహ్మణ విధి, గణేష్ నగర్ లో కాలువలు, డ్రైనేజిల అభివృద్ధి కి మంజూరు చేసినట్లు తెలిపారు.వార్డు అభివృద్దే తన లక్ష్యం గా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ ఈ ఈ, ఏ ఈ, సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ అధ్యక్షులు రాజన్ రాజు, విజయరామరాజు, దానయ్య,అశోక్ వర్మ, కణితి ఈశ్వరరావు, జోషఫ్, ,భాగ్యలక్ష్మి,జాన్ రమేష్, గెద్దాడ అప్పారావు , చొప్ప నూకరాజు , తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పర్యాటక ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి. చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, తాహశీల్దారులు, టూరిజయం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంజంగి, కొత్తపల్లి జలపాతం, చెరువుల వేనం, కొత్తవలస, తాజంగి పర్యాటక ప్రాంతాలలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. చెరువుల వెనం బ్లాస్టింగ్ పనులు పూర్తి చేసి రహదారి పనులు, మరుగుదొడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు వేగంగా జరగాలన్నారు. వంజంగి, కొత్తపల్లి జలపాతం పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలను కమిటీ అధ్యయనం చేసి నిర్ణయించడం జరిగిందన్నారు. షాపులు నిర్వహిస్తున్న యజమానుల నుండి అద్దెలు 'వసూళ్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాపులు పొందిన యజమానులు వ్యాపారాలు ప్రారంభించకపోతే నోటీసులు ఇచ్చి కేటాయింపులు రద్దు చేస్తామన్నారు. తాజంగి జిప్ నర్, బోటింగ్ ఆదాయాల అడిగితెలుసుకున్నారు. వివరాలు ఈ సమావేశంలో ఎపి ఓలు వి ఎస్ ప్రభాకర రావు, ఎం. వేంకటేశ్వ రరావు, గిరిజన సంక్షేమశాఖ ఇఇ డి వి ఆర్ ఎం రాజు, డి ఇ ఇలు, మ్యూజియం మేనేజర్ మురళి, డి ఇ లు, ఎ ఇ ఇలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న గుడిపై అధికారుల ఆగడాలను విమర్శించిన జీవీఎల్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 65వ వార్డు వాంబేకోలనీలో స్వయంఃభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బీజేపీ ఎంపీ మరియు దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీల్ నరసింహారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జీవీల్ నరసింహారావు మాట్లాడుతూ ఐదేళ్ల క్రింతం నుండి భక్తుల సహాయంతో ఆలయ నిర్మాణం చేపట్టారని గోశాల ఏర్పాటు చేశారని, ప్రతి శనివారం పేదలకు అన్నధానం కూడ చేస్తున్నారని అలాంటి వారి పై అన్యాయంగా అదికారులు దాడులు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. హిందూ ఆలయాలపై దాడులు చేస్తే ఊరుకొనే ప్రసక్తేలేదని, ఇక్కడ అందరూ ఐక్యత గా ఉండి ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వాంబె కాలనీలో స్వయంభూగా వెలియడం అందరూ చేసుకున్న అదృష్టం అని అన్నారు. మా బీజేపీ పార్టీ తరుపున, విశ్వ హిందూ పరిషత్ తరుపున, ధార్మిక సంఘం తరుపున ఎప్పుడు అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. వైయస్సార్సీపి ముఖ్య నేత టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే స్పందించి గుడికి నిదులు కేటాయించాలని భవిష్యత్ లో ఇటువంటి దాడులు జరగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు, నాగేశ్వరావు, జీలకర్ర రమణ, పుష్పలత,జీలకర్ర భువనేశ్వరి, రోహిణి ,పుష్పలత, రామలక్ష్మి ,స్వాతి ,లక్ష్మి, పద్మ, పేర్ల సత్యారావు, మంజుల, గీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులో సమస్య వివరంగా ఉండాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన దరఖాస్తు లో సమస్యను స్పష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందనలో వచ్చిన దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలన్నారు. 24 గంటల్లోగా జిల్లా అధికారుల వద్ద దరఖాస్తుకు సంబంధించి పూర్తి సమాచారం ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ పి.వెంకటరమణ దరఖాస్తులను స్వీకరించారు.



వికలాంగుల వద్దకు వచ్చి డిఆర్ఓ దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం స్పందనకు 199 దరఖాస్తులు వచ్చాయి.

# వరుస అగ్ని ప్రమాదాలతో వ్యాపారస్తులలో ఆందోళన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో ఆది సోమవారాల్లో రెండు రోజులపాటు వరుస అగ్ని ప్రమాదాలు సంభవించడంతో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున స్థానిక గాంధీ మార్కెట్ కూరగాయల బజార్ వద్ద కొణతాల శివ తదితరులకు చెందిన గోడౌన్లలో అగ్నిప్రమాదం సంభవించడం జరిగింది. రాత్రి గస్తీతిరుగుతున్న పోలీసులకు సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బందికి తెలపడంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదం సంభవించి ఉండవచ్చునని పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రమాదంలో మోటారు బైకులు ఉల్లిపాయల బస్తాలు దగ్ధమైనట్టు బాధితులు తెలిపారు. సుమారు 20 లక్షల పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా సోమవారం తెల్లవారుజామున స్థానిక వెంకటేశ్వర థియేటర్ సమీపంలో దొడ్డి అప్పారావు హోల్ సేల్ బట్టల దుకాణం లో అగ్ని ప్రమాదం సంభవించింది. తెల్లవారుజామున ఆలయాలకు వెళ్లే భక్తులు ఈ సంఘటన చూసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రానున్నది సంక్రాంతి సీజన్ కావడంతో లక్షల రూపాయలు విలువ చేసే బట్టలను షాపులోనూ గోడౌన్లలోనూ ఉంచినట్టు షాప్ యజమాని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అగ్నివాపక సిబ్బంది భావిస్తున్నారు. పోలీసులు అగ్ని ప్రమాదాలకు కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.

# జివిఎంసిలో "స్పందన"కు 49 వినతులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 49 ఫిర్యాదులు:** "స్పందన" కార్యక్రమం లో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 3, రెండవ జోనుకు 12, మూడవ జోనుకు 7, నాలుగవ జోనుకు 5, అయిదవ జోనుకు 9, ఆరవ జోనుకు 5, ఏడవ జోనుకు 1, ఎనిమిదవ జోనుకు 8, మెయిన్ ఆఫీసు నకు 3, మొత్తము 49 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ & హార్టికల్చర్ విభాగానికి 3, రెవెన్యూకు 7, ప్రజారోగ్యానికి 5, టౌన్ ప్లానింగ్ కు 17, ఇంజనీరింగ్ కు 7, యుసిడికి 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03



రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణి, వి. సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓలు ఫణిరాం, చంద్రిక, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్ ), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం



నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంధాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిధి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
( మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త )

గౌరవ అతిధులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. రైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిధులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.